జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 254 విశాఖపట్నం | ఆదివారం 14 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## కర్ణాటక ఎన్నికల్లో.. కాంగ్రెస్ కు ఊహించని మెజార్టీ..

# కాంగ్రెస్ ఘన విజయం



కర్ణాటక ఎన్నికల్లో అంచనాలకు మించిన ఫలితాలు వెలువడ్డాయి. ఏ పార్టీ కి మెజార్టీ రాదన్న ఫోల్ సర్వేలు తారుమారయ్యాయి. కాంగ్రెస్ అధికార పీఠానికి అవసరమైన సీట్ల కంటే అధికంగా స్థానాలు సంపాదించడం విశేషం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఊహించని విధంగా ఏకంగా 136 స్థానాల్లో పాగా వేసింది. గత ఎన్నికల్లో 104 స్థానాలకు పరిమితమైన కాంగ్రెస్ ఈసారి అదనంగా మరో 32 స్థానాలను గెలుచుకుంది. సిద్ధరామయ్య, శివకుమార్ ల ధ్వయం, కృషి, రాహుల్ జోడో యాత్ర ప్రభావం, ప్రియాంకగాంధీ ప్రచారం ఈ పార్టీ విజయానికి దోహదపడ్డాయని రాజకీయ విశ్లేషకుల అంచనా. అలాగే బీజేపీ 40శాతం అవినీతిని ప్రజల్లోకి కాంగ్రెస్ తీసుకెళ్లడంలో విజయం సాధించడంతో అధికార పీఠం ఆ పార్టీకి దక్కిందనే వాదనలు వినవస్తున్నాయి. ఇక దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రాన్ని కమల నాధులు కోల్పోయారు. గత ఎన్నికల్లో రెండో పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ ఆపరేషన్ కమలంతో ఇతర పార్టీ ఎమ్మెల్యేలను తమ గూటిలోకి చేర్చుకొని అధికారాన్ని చేజిక్కించుకుంది. అవినీతి పాలనగా పేరు తెచ్చుకున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. ప్రధాని మోడీ 72గంటల పాటు ఏకధాటిగా ర్యాలీలు, బహిరంగ సభల్లో పాల్గొన్నప్పటికీ ఆ పార్టీకి ఎదురుదెబ్బ తప్పలేదు. కేంద్రంలో ఉన్న మంత్రులందరూ గత 45 రోజులుగా తిష్టవేసి ఊరూ వాడ ప్రచారం చేసినా కనీసం గతంలో గెలుచుకున్న స్థానాలను కూడా నిలుపుకోలేకపోయింది. ప్రస్తుతం బీజేపీ 65 స్థానాల్లో మాత్రమే విజయం సాధించగలిగింది. మరో విశేషం ఏమిటంటే బొమ్మై కేబినెట్ లోని 13మంది మంత్రులు ఓటమి పాలు కావడం.

## విద్వేషాల మార్కెట్ క్లోజ్ అయ్యింది..

## ప్రేమ దుకాణం తెరుచుకుంది: రాహుల్



కర్ణాటక: కర్నాటక ప్రజలకు, కర్నాటకలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు.. పార్టీ నాయకులందరికీ అభినందనలు తెలియజేశారు పార్టీ ముఖ్యనేత రాహుల్ గాంధీ. కర్నాటక ఎన్నికల్లో ఓ వైపు క్రోనీ క్యాపిటలిస్టుల బలం, మరోవైపు ప్రజా బలం పోటీ పడ్డాయని, ఇందులో ప్రజలు బీజేపీని ఓడించారని కితాబునిచ్చారు రాహుల్ గాంధీ.. కాగా, కర్నాటకలో కాంగ్రెస్ విజయం సాధించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. దక్షిణాది రాష్ట్రంలోని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీకి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కర్నాటక ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తల కృషిని ప్రధాని మోదీ ప్రశంసించారు. తమ పార్టీ రాబోయే కాలంలో మరింత శక్తితో దక్షిణాది రాష్ట్రానికి సేవ చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక.. మీడియాతో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మేము ఈ యుద్ధంలో ప్రేమ, ఆప్యాయతతో పోరాడాము. ఈ దేశం ప్రేమను ప్రేమిస్తుందని కర్నాటక ప్రజలు మాకు చెప్పారు. కర్నాటకలో విద్వేషాల మార్కెట్ మూతపడి ప్రేమ దుకాణం తెరుచుకుంది. ఇది కర్నాటక విజయం. మా వద్ద ఐదు వాగ్దానాలు ఉన్నాయని, తొలి కేబినెట్‌లోనే వాటిని నెరవేరుస్తాం" అని రాహుల్ తెలిపారు. కర్నాటకలో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 113 మ్యాజికల్ ఫిగర్‌ను అధిగమించినందున కాంగ్రెస్ అనుకూలమైన స్థితిలో ఉంది. తాజా ట్రెండ్స్.. ఎన్నికల సంఘం ప్రకారం.. 224 మంది సభ్యుల కర్నాటక అసెంబ్లీలో కాంగ్రెస్ 136 స్థానాల్లో విజయం సాధించింది. రాజకీయ పోటీలో ఇద్దరు ప్రాథమిక పోటీదారులు కాకుండా.. రాష్ట్ర రాజకీయ సంస్థ జనతాదళ్ (సెక్యులర్) రాష్ట్రంలో కేవలం 19 స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. ఎన్నికల సంఘం ప్రకారం ప్రస్తుతం వారు ఒక స్థానంలో ఆధిక్యంలో ఉన్నారు. కాగా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. ECI ప్రకారం కళ్యాణ రాజ్య ప్రగతి పక్ష, సర్వోదయ కర్ణాటక పక్ష సహా మరో రెండు పార్టీలు కూడా ఒక్కో సీటు గెలుచుకున్నాయి.






## రేపు కర్ణాటక కొత్త ముఖ్యమంత్రి ప్రమాణం..!



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. 224 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో 136 స్థానాల్లో గెలుపొందింది. భారీ విజయంతో ఆ పార్టీ సంబురాల్లో మునిగిపోయింది. మరో వైపు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త సీఎం ఈనెల 15న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. కంఠీరవ స్టేడియంలో సీఎం ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తున్నది. అయితే, ఎవరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారన్న దానిపై ఉత్కంఠ నెలకొన్నది. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యతో పాటు పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ రేసులో ఉన్నారు. ఈ క్రమంలో ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారన్నది రేపు ఖరారు కానున్నది. రేపు బెంగళూరులో సీఎల్పీ సమావేశం కానున్నది. సీఎల్పీ నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు.

## కాంగ్రెస్ ను అభినందించిన మోడీ..



కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీని ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. అలాగే కర్ణాటక రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. కన్నడ ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ఆశిస్తున్నానని ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ ద్వారా తెలిపారు.

## సోనియా..రాహుల్ కి ఫోన్..


## కంగ్రాట్స్ చెప్పిన సీఎం స్టాలిన్




తమిళనాడు సీఎం స్టాలిన్ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ..ఎంపీ రాహుల్ గాంధీకి ఫోన్ చేసి మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల సరళి పట్ల సోనియా, రాహుల్ లకు ఆయన అభినందనలు తెలిపారు. అటు, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్, మాజీ సీఎం సిద్ధరామయ్యలకు కూడా స్టాలిన్ ఫోన్ చేసి అభినందనలు తెలియజేశారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖరారైంది. మొత్తం 224 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. కాంగ్రెస్ 97 స్థానాల్లో నెగ్గి, 34 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మ్యాజిక్ ఫిగర్ 113 కాగా, అందుకు మరో 16 స్థానాల దూరంలో ఉంది. అధికార బీజేపీ 48 స్థానాల్లో నెగ్గి, మరో 20 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. జేడీ (ఎస్) 14 స్థానాల్లో గెలిచి, 7 స్థానాల్లో ముందంజలో ఉంది. ఇతరులు 4 స్థానాల్లో నెగ్గారు. కాంగ్రెస్ ఈ స్థాయిలో ఫలితాలు సాధిస్తుందని ఎవరూ ఊహించలేదు. గత కొన్నాళ్లుగా ప్రధాని మోడీ ప్రాభవం ముందు కాంగ్రెస్ వెలవెలాపోతోంది. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. కానీ, కర్ణాటక ఫలితాల నేపథ్యంలో బీజేపీని మట్టి కరిపించామన్న ఆనందం కాంగ్రెస్ నేతల్లో కనిపిస్తోంది.

## తూర్పు మధ్య బంగాళాఖాతంలో

## వేగంగా కదులుతున్న 'మోచా'




అమరావతి: తూర్పు మధ్య బంగాళాఖాతంలో మోచా తుపాను గంటకు 14 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ప్రస్తుతం ఇది ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌కు 680 కిలోమీటర్లు, మయన్మార్‌కు 600 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్టు భారత వాతావరణ విభాగం తెలిపింది. తదుపరి ఉత్తర ఈశాన్య దిశగా కదులుతూ ఈనెల 14న మధ్యాహ్నానికి కాక్స్ బజార్ వద్ద తీరాన్ని దాటే సూచనలు ఉన్నట్టు పేర్కొంది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 160 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని స్పష్టం చేసింది. అయితే, ప్రస్తుతం ఏపీలో పొడి వాతావరణం కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రాగల 2.. 3 రోజుల్లో 4-6 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. తీవ్రమైన వడగాలులు వీస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు నంద్యాలలో 42.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. అన్నమయ్య జిల్లాలో 42.57 డిగ్రీలు, కలష్టా జిల్లాలో 41.9, తూర్పుగోదావరిలో 41.8, విజయనగరంలో 41.8, ప్రకాశం 41.5, గుంటూరు 41.53, నెల్లూరు 41.4, ఏలూరు 41.38, కాకినాడ 41.3, పల్నాడు 40.9, పశ్చిమగోదావరి 40.82, ఎన్టీఆర్ జిల్లాలో 40.81, కడప 40.15, మన్యం 39.9, బాపట్ల 39.7, కోనసీమ 39.4, శ్రీకాకుళం 39.4, అల్లూరి జిల్లాలో 39.3 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది.

# గన్నవరంపై తెదేపా కసరత్తు.. ఇన్‌ఛార్జ్‌గా వచ్చేదెవరో?

గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి: వంశీ పార్టీ మారిన తర్వాత ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడుకు బాధ్యతలు అప్పగించారు. ఆయన బందరు నుంచి గన్నవరానికి మకాం మార్చి నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టేవారు.. వివాదాలకు దూరంగా ఉండే అర్జునుడు కొంత సున్నితంగా వ్యవహరించే వారు. ఆయన ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. అదే సమయంలో తెదేపా కార్యాలయంపై వైకాపా దాడి చేసింది. దాదాపు 27 మంది తెదేపా నేతలపై కేసులు పెట్టి జైలుకు పంపారు. ఈ పరిణామాల నేపథ్యంలో కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న మాజీ ఎంపీ కొనకొళ్ల నారాయణరావుకు బాధ్యతలు అప్పగించారు. ఆయన సమన్వయకర్తగా నియమిస్తూ జాస్తి వెంకటేశ్వరరావు, దయాల రాజేశ్వరరావు, ఆరుమళ్ల కృష్ణారెడ్డి, గొడ్డళ్ల చినరామారావు, బచ్చుల సుబ్రహ్మణ్యం (అర్జునుడు తనయుడు)లతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. కొనకొళ్ల నియోజకవర్గంలో నేతలతో పూర్తి సమయం వెచ్చించలేకపోతున్నారు. దీంతో తమకు నాయకులు కావాలని కార్యకర్తలు కోరుతున్నారు. వైకాపా నుంచి ఒక ముఖ్య నాయకుడు వస్తారనే ప్రచారం ఉంది. రేపు మాపు అంటూ ఆయన వాయిదా వేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే వంశీతో విరోధం ఉన్న ఆయన పార్టీలో ఈ నెల చేరతారనే ప్రచారం జరిగింది. తిరిగి ఆగస్టుకు వాయిదా వేశారని అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే దాసరి జై రమేష్ వస్తారని ప్రచారం జరిగినా ఆయన సుముఖంగా లేరని తెలిసింది. వైకాపాలో చేరిన దాసరి సోదరులు తిరిగి పార్టీలోకి వస్తారని ప్రచారం జరుగుతోంది. తెదేపా అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న కొమ్మారెడ్డి పట్టాభి గన్నవరం నుంచి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని చందు గన్నవరం నుంచి తన తల్లి దేవినేని అపర్ణ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తనను నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారని చెబుతున్నారు. వీఎంసీ కార్పొరేటర్‌గా ఉన్న దేవినేని అపర్ణ, చందుతో కలిసి గన్నవరం నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పర్యటించి కార్యకర్తలతో సమావేశమయ్యారు. సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. తమకు పార్టీ నుంచి ఆదేశాలు వస్తే మద్దతు ఇస్తామని చెప్పినట్లు తెలిసింది. సేవా కార్యక్రమాలు చేయాలని వారు నిర్ణయించుకుని ఇటీవల రామవరప్పాడు నుంచి ప్రారంభించారు. గ్రామీణ మండలంలోని ప్రార్థనా మందిరాలకు చెందిన పాస్టర్లతో సమావేశమై 40 మందికి వాటర్ కూలర్లు అందజేశారు. మల్లవరంలో నిలిచిపోయిన పరిశ్రమలు, అశోక్ లేలాండ్ పరిశ్రమపై సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. రెండు అన్న క్యాంటీన్ల వాహనాలు ప్రారంభించనున్నామని చెబుతున్నారు. రామవరప్పాడులో ఘనంగా ప్రారంభించాలని అన్ని మండలాల్లో ఇవి ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. గుడివాడలో ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము, ఎన్టీఆర్ జిల్లాలో కేశినేని ఫౌండేషన్ తరఫున కేశినేని చిన్ని(ఎంపీ నాని సోదరుడు) చేపట్టినట్లు సేవా కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. త్వరలో ఇన్‌ఛార్జి నియామకం ఉన్నందున ఇది ప్రాధాన్యం సంతరించుకుంది..

## కర్నాటక ఎన్నికల ఫలితాల పట్ల సిపిఎం హర్షం



విజయవాడప్రజాపాలన ప్రతినిధి: సిపిఎం, జిల్లా కమిటి సభ్యులు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బిజెపి నిరంకుశ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది. దీన్ని గుణపాఠంగా తీసుకుని మన రాష్ట్రంలో కూడా ప్రధాన రాజకీయ పార్టీలు అవకాశవాదంతో బిజెపితో అంటకాగడం మానుకొని ఆంధ్రప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని కోరుతున్నాము. మన రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు తమ అవకాశవాదంతో బిజెపితో కలిసి అంటకాగుతున్నాయి. మోడీని ప్రసన్నం చేసుకోవడానికి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేసే దాడులకు భయపడి ఏంచెప్పినా తాళం వేస్తున్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే వారి స్వప్రయోజనాలకే విలువిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా మత ఘర్షణలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్న బిజెపికి మద్దతునిస్తున్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాలతోనైనా ఈ పార్టీలు కళ్ళు తెరవాలి. బిజెపి చేస్తున్న మోసాన్ని, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నిలదీయాలని, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పూనుకోవాలని కోరుతున్నాము. దేశ రాజకీయాలలో ఈ ఫలితాలు ఒక మలుపు. కేంద్రంలో బిజెపి నిరంకుశ పాలనకు ఘోరీ కట్టడానికి కర్నాటక ఎన్నికల ఫలితాలే నాంది. ఇప్పటికే మహారాష్ట్రలో అనైతికంగా శివసేన ప్రభుత్వాన్ని కూల్చడంపై గవర్నర్, స్పీకర్లకు సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టింది. మన రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. కామనురుశ్రీనివాసులురెడ్డి సిపిఎం జిల్లా కమిటి సభ్యులు.

## మహిళలకు చీరల పంపిణీ



పొన్నూరు ప్రజాపాలన ప్రతినిధి: చింతలపూడి గ్రామంలోని క్రీస్తు శతవాసిక లూథరన్ దేవాలయం చింతలపూడి ప్యారిస్ నూతన దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల. శివ సౌభాగ్య రావు గారు, వారి కుటుంబం స్నేహ గ్రూపులో నీ మ్యాక్స్ సొసైటీలో ఉన్నటువంటి గ్రూపులు లీడర్స్ కు , మహిళలందరికీ చీరల పంపిణీ కార్యక్రమం డాక్టర్ కటికల. శివభాగ్య రావు గారి ఇంటి వద్ద జరిగింది. సదరు కార్యక్రమానికి స్నేహ గ్రూప్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కాగిత వరప్రసాద రావు గారి అధ్యక్షత వహిస్తూ ,గత 23 సంవత్సరాలు నుంచి స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఈ యొక్క శుభ కార్యక్రమం జరుగుతున్నటువంటి సందర్భంగా డాక్టర్ కటిక ల. శివభాగ్య రావు గారి పెద్ద కుమారుడు స్నేహ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ కటీకల. క్రా 0తికుమర్, వారి కోడలు కటీకల శ్వేతా యొక్క చేతుల మీదుగా సుమారు 50 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో కటికల శ్వేత, డాక్టర్ కటికల కాగిత వరప్రసాదరావు,బాపట్ల కంటెంట్ ఓనర్ గురజాల. శ్రీనివాసరావు, స్నేహ మాక్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రకాష్, ప్రతాప్, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,పొన్నూరు మహిళా గ్రూప్ లీడర్ శాంత కుమారి, చెరుకుపల్లి, పొన్నూరు ,బాపట్ల కర్లపాలెం, ఆయా బ్రాంచ్ స్నేహ బ్రాంచి మేనేజర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డా. సంతోష్ కాంబే బదిలీపై హెచ్‌వోడితో చర్చ



విశాఖపట్నం: ప్రజాపాలన ప్రతినిధి:శనివారం ఉదయం 10:30 గంటలకు విశాఖ స్టీల్ జినరల్ హస్పిటల్,హెచ్ ఓ డిని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎల్కెటెడ్ కమిటీ సభ్యులు కలిసి, డా. సంతోష్ కాంబే బదిలీ విషయమై చర్చించటం జరిగినది. ఆయన బదిలీ విషయం లో అసోసియేషన్ తీవ్రంగా ఖడిస్తూ జె యల్ యం లో డెంటల్ క్లినిక్ అవకాశమే లేదు కదా,పైగా ఆయన సీనియర్ డాక్టర్ కనుక ఈ సమయంలో వార్ని ట్రాన్సఫర్ చేయటం వలన ఆ కుటుంబం మరియు పిల్లల ఎడ్యుకేషన్ లో కూడా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఇది ఎంతవరకు సమంజసం కాదు కనుక మీరు డెంటల్ సర్జన్ కంటే ఎంబిబిఎస్ డాక్టర్ ను వేస్తే అక్కడ మెడికల్ సర్వీసెస్కి అనుగుణంగా వుంటుంది అని చర్చించిన పిదప మేడికల్ హెచ్ ఓ డి గారు సానుకూలంగా స్పదించటం జరిగింది. అకారణంగా ఆయనను ట్రాన్సర్ చేయడం ఏమాత్రం సమంజసం కాదు కావున అతను కూడా ఒక సీనియర్ డాక్టర్ కాబట్టి తప్పకుండా తరిగి వి యస్ జి హెచ్ తీసుకురావలని మన ప్రధాన కార్యదర్శి సమక్షంలో డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఓబీసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యస్. శ్రీ నివాసరావు,కార్యనిర్వాహక అధ్యక్షులు వై. యల్. నాయుడు, కోశాధికారి యు. శ్రీ నివాసరావు, అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్. వి. నారాయణ,డిప్యూటీ కార్యదర్శి కె. శ్రీ నివాసరావు, సీనియర్ నాయకులు జి. ఆర్కే. నాయుడు,మరియు కొణతాల రామకృష్ణ, పి. గోవింద, ఆర్ సత్యనారాయణ, అచ్యుతరావు,వి. నర్శింగరావు,డి. ఈశ్వరరావు మరియు తదితరులు ఓబిసి నాయకులు పాల్గొన్నారు.

## చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రో క్రాన్2పై అవగాహన కార్యక్రమం




అన్నమయ్య జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: 30 ఆంధ్ర బెటాలిన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాజకుమార్ తాప ఆదేశాల మేరకు ప్రోక్రాన్ 2 విజయోత్సవాల సందర్భంగా శనివారం అవగాహన కార్యక్రమమును చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ అను శక్తి ప్రోక్రాన్ 2 పరీక్షలు సైన్య రంగంలో అను శక్తి ఉపయోగం మొదలగు వాటిపై ఎన్సిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు అను శక్తిని విద్యుత్ ఉత్పత్తి, ఆరోగ్య సంరక్షణ వ్యవసాయం ఆహార సంరక్షణ పరిశ్రమ పరిశోధన మొదలగు శాంతియుత ప్రయోజనాల కోసం ఉపయోగించినప్పుడే ప్రపంచ ప్రజ లు శాంతియుత వాతావరణంలో ఉంటారన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి చిట్వేల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఎన్సిసి విద్యార్థులు అంటే క్రమశిక్షణకు మారుపేరని నిజజీవితంలో సైన్యంలో అను శక్తిని ఏ విధంగా ఉపయోగించాలో ఎన్సిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గరాజు, కానిస్టేబుల్ సుధాకర్, కిరణ్ కుమార్ రాజు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు

## పిడిఎఫ్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.మురళి ఆధ్వర్యంలో దివ్యాంగుల నూతన కమిటీ సమావేశం



చిత్తూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఫెడరేషన్ ముఖ్య ఉద్దేశం : ఆంధ్ర ప్రదేశ్ లో అన్ని రకాల వైకల్యం గల దివ్యాంగులందర్నీ ఒక తాటిపైకి తీసుకొని వచ్చి రాజకీయాలకు మతాలకు కులాలకు అతీతంగా అన్ని దివ్యాంగుల సంఘాలను ఐక్యం చేసి దివ్యాంగులను చైతన్యవంతులుగా చేసి వారి అభివృద్ధి, సంక్షేమం, కొరకు కృషి చేయడం" అనేది ప్రధాన ఎజెండా చేసుకొని పని చేయడం కోసం పిడిఎఫ్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. మురళి ఆధ్వర్యంలో దివ్యాంగుల నూతన కమిటీ సమావేశం చిత్తూరు జిల్లా కేంద్రంలో తపోవనం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ క్రింది లక్ష్యాలతో అనగా 1. పిడబ్ల్యుడి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద దివ్యాంగులకు సేవలు అందించే నెట్వర్కింగ్ వ్యవస్థగా తయారు చేయాలని 2. దివ్యాంగుల చట్టం 2016 అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులకు అవగాహన కల్పించి దివ్యాంగుల చట్టాన్ని అన్ని విభాగం ఇంప్లిమెంటేషన్ అవ్వడానికి కృషి చేయాలని (పోలీసు వైద్య విద్య విభాగాల్లో) 3. దివ్యాంగులు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించే విధానంలో చర్యలు చేపట్టేటట్లు ముందడుగులు వేయాలని 4. ప్రభుత్వ ఇచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన దివ్యాంగులందరికీ అందే విధంగా చర్యలు చేపట్టాలని 5. దివ్యాంగులకు కృత్రిమ పరికరాలు అనగా ట్రై సైకిల్స్, వీల్ చైర్లు, చేతి కర్రలు, చెవిటి మిషన్లు, బ్లైండ్ స్టిక్స్ అవసరమైన వారికి ప్రభుత్వం లేక స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచితంగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని 6. ప్రస్తుతం చదువుతున్న దివ్యాంగుల విద్యార్థులకు వారి ఆర్థిక పరిస్థితిని బట్టి చదువు నిమిత్తం అవసరమైన సహాయ సహకారాలు అందించాలని 7. దివ్యాంగులకు ఉద్యోగాలు మరియు స్వయం ఉపాధి కల్పన విషయమై దివ్యాంగుల ఆర్థిక పరిస్థితిలో మంచి ప్రగతిని సాధించడానికి కృషి చేయాలని 8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులందరికీ దివ్యాంగులు చట్టం 2016, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వాటిని వారికి అందించే

## విధుల్లోకి తీసుకోవాలని జిజిహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన

### హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని డిమాండ్




కాకినాడ, ప్రజా పాలన ప్రతినిధి మార్చి 13బీ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో తొలగించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది ఆందోళన శనివారం నాటికి 600 రోజులకు చేరుకుంది. 2021 సెప్టెంబరులో 65 మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని, 2022 జూన్‌లో 89 వికాస ఔట్ సోర్సింగ్ సిబ్బందిని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విధుల నుంచి ఆసుపత్రి యాజమాన్యం తొలగించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి తమకు న్యాయం చేయాల్సిందిగా హైకోర్ట్ ఆదేశాలను అమలు చేయాలంటూ ఆసుపత్రి ఎదుటే నిరశన దీక్షలు ప్రారంభించారు. మండుటెండను, కుంభవృష్టి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గత 600 రోజులుగా నిరశన కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై జిల్లాలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు స్పందించి జిజిహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవడానికి సహకరించాలని కోరుతున్నామని వీరబాబు చెప్పారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘ నాయకులు ఇంద్రాణి, గంగాధర్ లు మాట్లాడుతూ తమను అన్యాయంగా విధులకు దూరం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో, కోవిడ్ సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి సేవలు చేసామన్నారు. అందుకు కానుకగా ప్రభుత్వం, జిల్లా అధికారులు తమను ఉద్యోగాల నుండి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వేతనాలు చెల్లించకుండా, నోటీసు ఇవ్వకుండా ఉన్నపలంగా తమను, తమ కుటుంబాలను రోడ్డున పడేశారని విచారం వ్యక్తం చేశారు. 2018 అక్టోబర్‌లో 483 మందిని రాష్ట్రవ్యాప్తంగా నియమించడంలో బాగంగా కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో 66 మందిని నియమించినట్టు తెలియజేశారు. జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర అధికారులకు కూడా పలుసార్లు విన్నవించామని వెల్లడించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డివిఎల్ నరసింహంను కలిసి తమ గోడు వినిపించుకున్నట్టు వారు వెల్లడించారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డివి రతన్ రాజ్, జిజిహెచ్ నాయకులు జి నాయుడు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్ విజయ్ కుమార్లు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నాయకులు పిఎస్ రాయుడు, సిహెచ్ ఏడుకొండలు, చక్రవర్తి, దుర్గా లక్ష్మి, అరుణ, వసంత, బేబి రాణి, లలిత, దయానంద్, రమణ, శ్రీనివాస్, పవన్, శివ శంకర్, ధనుంజయ్, ప్రసాద్, మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిబత్తిని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని

పామూరు ప్రజాపాలన ప్రతినిధి: : రెడ్డి బత్తిని వెంకటేశ్వర్లు సతీమణి రమణమ్మ దంపతుల మనవరాలు రెడ్డి బత్తిని అంకయ్య (లేటు) శ్రీమతి అరుణ దంపతుల కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి చిరంజీవి అపర్ణ, హైదరాబాదు కొండాపురం వాస్తవులు కుదరవల్లి భువన శంకర్ సతీమణి శ్రీమతి ఇందిర దంపతుల కుమారుడు నాగ సాయి లో రిసెప్షన్ వేడుకలు శుక్రవారం రాత్రి 10 గంటలకు హైదరాబాదులోని స్వాగత్ గ్రాండ్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో పామూరు ఆదిత్య కాలేజీల కరస్పాండెంట్ గడ్డం వెంకటరత్నం, గండిపాలెం రిజర్వాయర్ మాజీ చైర్మన్ సుంకర సత్యం, రెడ్డి బత్తిని కుటుంబ సభ్యులు, కుదరవల్లి వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులను ప్రశాంతంగా దర్శించుకునే విధంగా సిబ్బందికి సూచనలు చేసిన. చైర్మన్..



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి,: శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయం నందు ఏర్పాట్లును పర్యవేక్షించిన ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈ సందర్భంగా చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ అమ్మవారి అనేక చోట్ల నుంచి మన రాష్ట్రం పక్క రాష్ట్రాల నుండి దర్శనానికి విచ్చేసిన భక్తులు కనకదుర్గ అమ్మవారి ప్రశాంతంగా దర్శించుకునే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత దుర్గగుడి అధికారులు మరియు సెక్యూరిటీ సిబ్బంది బాధ్యతగా తీసుకోవాలని ఆలయానికి విచ్చేసిన భక్తులపై మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు.. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పాలకమండలి సభ్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు..సభ్యులు చింకా శ్రీనివాస్. కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర సంఘీభావంగా ఈనెల15న జ్యోతుల నెహ్రూ పాదయాత్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట మే 13: స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు 12 క్లస్టర్ ఇంచార్జిలు నియోజకవర్గ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 15వ తేదీన లోకేష్ యువ గళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో జగ్గంపేట రావులమ్మ తల్లి గుడి వద్ద నుండి తాళ్లూరు జియ్యన్న గుడి వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ఈనెల 15వ తేదీ నాటికి వంద రోజులు పూర్తి చేసుకుంటుందని ఆ పాదయాత్రకు మద్దతుగా ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జగ్గంపేట రావులమ్మ తల్లి గుడి వద్ద నుండి గండేపల్లి మండలం తాళ్లూరు జియ్యన్న స్వామి గుడి వరకు నియోజవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఆ భగవంతుని ఆశీస్సులతో మా యువనేత లోకేష్ పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు

## కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం విజయోత్సవ ర్యాలీ చేసుకున్న నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 13 (ప్రజా పాలన ప్రతినిధి): కర్ణాటక ఎన్నికల లో కాంగ్రెస్స్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భముగా నరసరావుపేట పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు అలెగ్జాండరు సుధాకర్ అధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించినారు . ఈ సందర్భముగా బాన సంచా కాల్చి , స్వీట్లు పంచారు, ఈ విషయమై అలెగ్జాండరు మాట్లాడుతూ ఈ విజయము మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు నడిపే మోడీకి ప్రజసౌమ్య బద్దంగా రాజ్యాంగానికి లోబడి నడుచుకునే రాహుల్ గాంధీ కి మధ్య జరిగిన యుద్ధంగా అభివర్ణించారు,కర్ణాటక కాంగ్రెస్ కి మూల స్తంబా లు గా వున్న సిద్ది రామయ్య , డి.కే శివకుమార్ కి అభినందనలు ,వీరు ఇరువురు రాహుల్ గాంధీ జోడో యాత్రకు వచ్చిన విశేష స్పందనను ఓట్ల రూపములో ఒడిసి పట్టిన మల్ల యోధుల లాగా పోరాడి విజయం సాధించినారు. వీరి కృషి దేశము మొత్తానికి స్ఫూర్తి గా నిలిచి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ములో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి గా ప్రభుత్వము ను ఏర్పాటు చేసే దానికి కారణం కాగలరు అని అన్నారు ,ముఖ్యముగా శివకుమార్ జోడో యాత్ర కోసం పడిన కష్టం ఈ రోజు ఫలితాలు ఇస్తున్నాయి అని అన్నారు, మల్లి ఖర్జున ఖర్గే కి ,శ్రీమతి సోనియా కి ,కాంగ్రెస్ ఆశా కిరణం ప్రియాంక గాంధీ కి ఈ సందర్భముగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాష ,కృష్ణ ,స్వర్ణ శ్రీను ,పూర్ణచంద్ర రావు ,ఇమ్మాన్యుల్ ,రవికిషోర్ , ప్రవీణ్ ,భరత్,దేవానంద్ ,కాల్విన్, రమేష్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే, ఈ ఆదివారం, మే 14న మీ జీ తెలుగులో!

గుంటూరు, ప్రజా పాలన ప్రతినిధి మే12: సంగీత ప్రయాణంలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైంది. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుంది. ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ని తప్పక చూడండి, మీ జీ తెలుగులో!. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ పంచ్లు, ముచ్చటైన ముగ్గురు జడ్జిల కామెంట్స్తో ఈ ఫినాలే ఎపిసోడ్ వినోదం పంచనుంది. ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్లో విజేత ఎవరో ప్రకటించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు మెలోడీ బ్రహ్మ మణిశర్మ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. అంతేకాదు ఈ సంగీత ప్రయాణ చివరి అంకంలో 'అన్నీ మంచి శకునములే', 'ఉగ్రం' చిత్రబృందాలు కూడా పాల్గొని కంటెస్టెంట్స్ ని ఉత్సాహపరిచాయి. ఈ ఎపిసోడ్లో కామెడీ హీరో అల్లరి నరేష్ 'ఇంకీ పింకీ పాంకీ..' పాటపాడి నవ్వులు పూయించారు. హృదయాలను హత్తుకునే పాటలతో సాగే ఈ సంగ్రామంలో నెగ్గి విజేతగా నిలిచిన సరిగమప ఛాంపియన్ షిప్ టైటిల్ విన్నర్ ను మణిశర్మ ప్రకటిస్తారు.

# క్షేత్రస్థాయిలో జనసేన కార్యకర్తలు తిరిగితే పొత్తుల ప్రసక్తే లేదు

### జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీ దేవి సూర్యచంద్ర



గోకవరం ప్రజా పాలన మే 13: ఎత్తులు పొత్తులు నాకవసరం లేదు మద్యం, డబ్బు పంచకుండా నన్ను మూడుసార్లు సర్పంచ్ గా గెలిపించుకున్నారు గ్రామ ప్రజలు మా గ్రామంలో వ్యవస్థ మార్పు కోసం అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేశాను ప్రజల సహకారంతో మా గ్రామాన్ని ఆదర్శంగా నిలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఐదు సార్లు రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ గాను, ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా మూడుసార్లు జాతీయ ఉత్తమ సర్పంచ్ గా అవార్డులు తీసుకున్నాను. స్టేట్ రిసోర్స్ పర్సన్ గా గ్రామ అభివృద్ధి మీద రాష్ట్రవ్యాప్తంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు సుమారు ఇరవై ఐదు వేల మందికి శిక్షణ తరగతులు నిర్వహించాను. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, పోరాడటం వల్ల అణచివేతకు గురవడంతోపాటు ఎన్నో పోలీస్ కేసులకూ బలయ్యాను . నాటి ప్రభుత్వంలో... టీడీపీ, వైసిపి రాక్షస పాలనలను తరిమేద్దాం వ్యవస్థ మార్పు కోసం బలంగా పోరాడుదాం అవినీతి లేని నూతన రాజకీయ వ్యవస్థ నిర్మిద్దాం అంటున్న పవన్ కళ్యాణ్ మాటలు నాలో ఎన్నో ఆశలు నింపాయి. జనసేన జెండా పట్టాను సేనాని అడుగులో అడుగేసాను 2019 మే 23 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ఆ రోజు నుండి నేటి వరకు ఒక్క రోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తూ జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ఈ కుళ్ళిపోయిన రాజకీయ వ్యవస్థలో జనసేనను గెలిపించడానికి ఈ ప్రయత్నం సరిపోదు రాత్రి పగలూ పార్టీ కోసం కష్టపడదాం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాతే ఇంటికి వెళ్దాం అని తన సతీమణి శ్రీదేవితో కలిసి 2021సంవత్సరం నవంబర్ 29న ఇంటి నుండి బయటకు వచ్చి ఉదయం నుండి రాత్రి వరకు ఇంటింటికి తిరిగి రాత్రి సమయంలో అదే గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గ నిరుపేదల ఇండ్ల వద్దనే నిద్రిస్తున్నాము. మేము మా ఇంటిని వదిలి నేటికి 520 రోజులు పూర్తి అయ్యింది. నేడు టీవీలలో వార్తలు చూసిన వృద్ధాప్యంలో ఉన్న మా తల్లిదండ్రులు ఇంటికి వచ్చేయవచ్చు కదా అని చాలా నిరాశతో ఫోన్ చేసి బాధపడ్డారు. నిన్ను అభిమానించే వాళ్ళు ఎంతోమంది ఇన్ని కష్టాలు అవసరమా అంటున్నారు. మా నిర్ణయంలో మార్పు లేదు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతనే మా ఇంటికి వెళ్తాం, నేను మూరు?డిని కాదు ఆశావాదిని, జనసైనికులందరికీ నా మనవి మన అధినేత పవన్ కళ్యాణ్ తప్పుగా భావించవద్దు వారిని పూర్తిగా నమ్ముదాం జగ్గంపేట నియోజకవర్గంలో నేను నా భార్య శ్రీదేవి మా జన సైనికులతో కలిసి నియోజకవర్గం మొత్తం 83 గ్రామాలలో సుమారు లక్ష 25 వేల కుటుంబాలకు 2019లో జామ మొక్కలు, 2020 లో జనసేన ఇంటిపంట ద్వారా కూరగాయ ఆకుకూర విత్తనములు, 2021 లో నిమ్మ మొక్కలు, 2022 లో దానిమ్మ మొక్కలు, 2023లో నేటి వరకు సుమారు 80 వేల గాజు గ్లాసులు దాతల సహకారంతో మా స్వహస్తాలతో ప్రతి గడపకు వెళ్లి పంపిణీ చేసి ప్రజల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాము నియోజకవర్గంలో మొత్తం అన్ని కుటుంబాలను నాలుగు సార్లు కలిసి ఐదో సారి పూర్తి చేయుటకు సమీపంలో ఉన్నాము 2019లో మేము ఎవరికీ తెలియదు నేడు నియోజకవర్గంలో ప్రతి ఇంట్లోనూ ఒక బిడ్డలా అయ్యాము, ప్రతి ఇంట్లో జనసేన ద్వారా మనం ఇచ్చిన మొక్కలు పండ్లనిస్తున్నాయి, జనసేన పార్టీ మన పార్టీ అనే భావన వచ్చేలా చేసాము జగ్గంపేట నియోజకవర్గం లో జనసేన జెండా ఎగురవేస్తున్నాము అందులో సందేహం లేదు., ఇంటింటికి తిరిగేటప్పుడు పన్నెండు నెలల క్రితం తాతయ్య చనిపోయాడని పెన్షన్ రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నానంటున్న మామ బాధలు చూశాము. ప్రతి రోజు ఎందరో ఇటువంటి కష్టాలు బాధలు చెబుతున్నారు. వారందరికీ మన జనసేన ద్వారానే న్యాయం జరగాలి మా ప్రాంతంలోనే కాదు అన్ని ప్రాంతాలలోనూ సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతూ ఆసరా కోసం ఎదురు చూస్తున్న వారెందరో. జనసైనికులారా మీ గ్రామంలో మీరు ఎన్నిసార్లు ప్రతి ఇంటికి తిరిగారో ఒకసారి గుండెల మీద చేయి వేసుకుని దయచేసి ఆలోచించండి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా అవ్వాలని తద్వారా మంచి సమాజాన్ని నిర్మించాలని ఉండదా. సహృదయంతో ఆలోచించండి మనం క్షేత్రస్థాయిలో బలంగా తిరగకపోవడం వల్లనే పొత్తుల గురించి ఆలోచిస్తున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి రేపటి నుండే జనసేన జెండాతో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేయాలని చేతులు జోడించి అందర్నీ కోరుచున్నాను జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీ దేవి సూర్యచంద్ర, అన్నారు.

## బీసీ సామాజిక వర్గాలను అణచి వేస్తున్న జగన్ ప్రభుత్వం..: తెలుగుదేశం బీసీ నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 13 (ప్రజా పాలన ప్రతినిధి)బిసి సామాజికవర్గాలను అణచివేస్తున్న జగన్ ప్రభుత్వం బిసి నాయకులు అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం బిసి, సాధికారత సమితి రాష్ట్ర నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జాతీయ క్రమశిక్షణ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు అన్న ఎన్టీఆర్ గారు బిసిలకు రాజకీయంగా స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత కల్పిస్తే, నేడు ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం లో బిసిలు నష్టపోయి అణచివేతకు గురయ్యారన్నారు. రాష్ట్రంలో సగం భాగం పైన ఉన్నటువంటి బిసి లను ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కుతూ, నవరత్నాల పేరుతో నవరంధ్రాలు వేస్తున్న జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ఈ ప్రభుత్వం వచ్చాక బిసి సబ్ ప్లాన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, బిసిల కోసం ఖర్చు చేయాల్సిన 75 వేల కోట్లు దారి మల్లించి ఆర్థికంగా అణగదొక్కారన్నారు. టిడిపి హయాంలో బిసి లకు 36 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తే, వాటిని 26 శాతానికి కుదించారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో కార్పొరేషన్ లు అంటే స్వయం ఉపాధి రుణాలు అందించే వ్యవస్థగా ఉండేదని, నేడు 56 కార్పొరేషన్లు పెట్టానని జగన్ రెడ్డి చెప్పుకోవటం తప్పితే , ఒక్క కార్పొరేషన్ చర్మన్ కూర్చోటానికి ఆఫీస్ కూడా లేదని అన్నారు. బిసిలు గౌరవ ప్రదంగా వేడుకలు జరుపుకోవటానికి వీలుగా 13 బిసి భవనాలు, 1187 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపడితే, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిలిపివేశారన్నారు. జగన్ రెడ్డి అన్యాయాలను దౌర్జన్యాలను ప్రశ్నించినందుకు 26మంది బిసి కుటుంబ సభ్యులను హత్య చేశారన్నారు. ఈ నెల 18 నుంచి 22 వరకు తెలుగుదేశం పార్టీ తరపున జగన్ రెడ్డి అరాచకాల పై బిసిలందరిని ఏకంచేస్తూ పోరుబాటకు పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ, దాసరి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ తుపాకుల అప్పారావు, బట్రాజుల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ప్రసన్నాంజనేయరాజు, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి మద్దిరాల గంగాధర్, రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ముత్తినేని మల్లయ్య, నరసరావుపేట నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావు, బిసి నాయకులు చింతకాయల వెంకటేశ్వరరావు, దామెర్ల మనోహర్, దొమ్మాటి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీగా బయలుదేరి దొమ్మేటి రాజా సతీష్ కు మద్దతు తెలిపిన మల్లవరం, ఉప్పలపాడు యూత్ సభ్యులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: జగ్గంపేట నియోజకవర్గం మల్లవరం, ఉప్పలపాడు గ్రామం నుంచి జాతీయ దళిత ఐక్య సమైక్య పార్టీ అధ్యక్షులు దొమ్మేటి రాజా సతీష్ ఆధ్వర్యంలో చేపట్టిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ర్యాలీ కార్యక్రమానికి సాదే నరేంద్ర ఆధ్వర్యంలోమల్లవరం, ఉప్పలపాడు జై భీమ్ యూత్ సభ్యులు బైక్ ర్యాలీగా వీరవరం గ్రామం వెళ్లి జాతీయ దళిత ఐక్య సమైక్య పార్టీ అధ్యక్షులు దొమ్మేటి రాజా సతీష్ కు మద్దతు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జై భీమ్ యూత్ ప్రెసిడెంట్ జంగం ముసలయ్య, సిద్ధ బత్తుల ఇజ్రాయిల్, యాళ్ల అభిషేక్, జగ్గు చంద్రశేఖర్, పేకల సుకుమార్, బత్తుల సురేష్, తలారి దాసు, అనిల్ కుమార్, గుబ్బల సత్తిబాబు, గునిపె రాజు, దార విష్ణు నర్ల వీరబాబు, తలారి దుర్గాప్రసాద్, ఇజ్జిన జయన్న, ఉప్పలపాడు జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**అనవర్తి నియోజకవర్గం పెదపూడి మండలం సంపర గ్రామంలో మండల అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి వీరాస్వామి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాన్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రావాడ నాగు, ఆ గ్రామ జనసేన ఎంపీటీసీ గారు, సీతారాం సుంకర బుజ్జి పాల్గొన్నారు**




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 14, మే 2023

## సైన్సును తొక్కిపెడితే చరిత్ర హీనులౌతారు !

ప్రశ్నను తొక్కిపెడితే అది ఎప్పుడూ ఏ కాలంలోనూ భూస్థాపితం కాలేదు. విత్తనాన్ని తొక్కి పెడితే ఎప్పుడైనా ఎక్కడైనా భూస్థాపితమైందా ? మొక్కగా ఎదిగి, వృక్షంగా విస్తారమైపోలేదూ ? ఆ నిర్ణయం తీసుకున్న వారి అజ్ఞానం బయటపడుతుందే తప్ప, ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలో విజ్ఞానాన్ని తొక్కిపెడతానంటే మాత్రం వీలు కాదు – విజయం ఎప్పుడూ సైన్సుదే ! సామాన్యంగా తెలివైన వాళ్ళు తెలివిగల పనులు చేస్తారు. తెలివిలేని వారు తెలివి తక్కువ పనులు చేస్తారు. కానీ, ఇక్కడ జరిగేదేమంటే...మత పిచ్చి నెత్తికెక్కితే, తెలివైన వారు కూడా తెలివి తక్కువ పనులు చేస్తారు. ఆ పనులు అత్యంత హీనంగా కూడా ఉంటాయి. ఈ విషయం మనం సమకాలీనంలో చూస్తున్నాం. అందుకే మన సమాజంలో గౌరవనీయులైన మూరు?ల సంఖ్య పెరుగుతోంది. విద్యార్థుల పాఠ్యాంశాల్లో జాతిపిత గాంధీజీ స్థాయి తగ్గించడం, మొఘల్ చరిత్ర తీసెయ్యడం, అలాగే జీవశాస్త్రానికి సంబంధించి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం తీసెయ్యడం వల్ల ఈ దేశ పాలకుల అజ్ఞానం, కుత్సిత బుద్ధీ అవగతమవుతోంది. జీవపరిణామ సిద్ధాంతం తొలగించి – ఈ దేశంలో ఒక 'ప్రమాదకర పరిణామం' తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఆశిస్తున్నారు. విజ్ఞానం సముపార్జించాలంటే ఎంతో శ్రమించాలి. పరిశ్రమించాలి. కాని, విద్యార్థులకు శ్రమ లేకుండా చేస్తున్నారు. రాబోయే తరాలన్నీ తమలాగే అజ్ఞానవంతులు కావాలని నిర్ణయాలు తీసుకుంటున్నారు. పైగా వీరు 'రేషనలైజేషన్' అనే పదం ఉపయోగిస్తున్నారు. అసలు ఆ పదం ఉపయోగించే అర్హత తమకు ఉందా లేదా అని కూడా వారు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. దీనికి ప్రతిస్పందనగా ఎన్‌సిఇఆర్‌టి తొలగించిన పాఠాలను తిరిగి చేరుస్తామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్రానికి లేఖ రాశారు. ఆయన మంత్రివర్గ సభ్యుడు శివన్ కుట్టి, తామే తమకు కావాల్సిన పాఠ్యగ్రంథాలు ముద్రించుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, సైన్సు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావులు కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శిస్తూ సంతకాలు చేసి కేంద్రానికి పంపారు. విడతలు విడతలుగా ఇంకా పంపుతూనే ఉన్నారు. జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించి, దాని స్థానంలో సృష్టివాదాన్ని జొప్పించాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది. అందుకే గుజరాత్‌లో, కర్ణాటకలో 8 నుండి 10 తరగతులకు భగవద్గీతను పాఠ్యాంశంగా పెట్టింది. అంతే కాదు, దాన్ని జాతీయ గ్రంథం చేయాలని యోచిస్తోంది. గాయత్రీ మంత్రాన్ని పార్లమెంట్‌లో ప్రార్థనా గీతంగా పెట్టాలని పథకం వేస్తోంది. కర్ణాటకలోనైతే ఒక మతవాది సావర్కర్ ఉపన్యాసాల్ని పాఠ్యాంశాలుగా చేర్చింది. చరిత్ర పాఠ్యగ్రంథాల్లో అనేక మార్పులు, చేర్పులు చేసింది. కొన్ని విశ్వవిద్యాలయాల్లో వాస్తు, జ్యోతిష్యం పాఠ్యాంశాలుగా ఉన్నాయి. దానికి తోడు ఇప్పుడు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భూతవైద్యం కోర్సు ప్రవేశపెట్టింది. సమాజాన్ని వెనక్కి నడిపించడానికి ఇంతకంటే మంచి మార్గం లేదని మన పాలకులకు తెలుసు. ఇకపోతే, ఆవు మూత్రంలో ఎంత బంగారం ఉందో పరిశోధించమని విశ్వవిద్యాలయాలకు ఆదేశాలు పంపడం–హాస్యాస్పదమని, మూర?త్వమని మనం అంటున్నాం గానీ, ఎంతో దార్శనికతతో విప్లవాత్మకమైన, ప్రగతిశీలమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని పాపం పాలకులు భ్రమలో బతుకుతున్నారు. వీటన్నింటి మీదా మేధావుల నిరసన వెల్లువెత్తుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం, విన్నపాలు, పిటిషన్లు వెళుతున్నాయి. ఇవన్నీ ఇలా ఉంటే...మరో భయంకరమైన వార్త దేశ ప్రజల నెత్తి మీద పిడుగులా పడింది. కేంద్ర ప్రభుత్వం ఒక అహేతుకమైన నిర్ణయం తీసుకుంది. "విజ్ఞాన్ ప్రసార్"ను మూసివేస్తున్నామని అకస్మాత్తుగా ప్రకటించి, దేశ ప్రజల అవకాశాన్ని లాగేసుకుంది. అంతే కాదు, ఆ చర్య ఈ దేశ ప్రజల గౌరవాన్ని అవనతం చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ–భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నడుస్తున్న 'విజ్ఞాన్ ప్రసార్' గురించి 24 ఏప్రిల్ 2023న "ద స్టేట్స్‌మన్" పత్రిక సంపాదకీయం రాసింది. 'విజ్ఞాన్ ప్రసార్–అన్‌నేచురల్ డెత్' అనే శీర్షికతో వచ్చిన ఆ ఎడిటోరియల్ ఎన్నో వాస్తవాల్ని దేశ ప్రజల ముందు పెట్టింది. అది వచ్చిన వెంటనే ఎఐపిఎస్ఎన్ (ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్) తన తీవ్రమైన నిరసనను ప్రకటించింది. న్యూఢిల్లీలో ఒక కార్యక్రమంలో–విజ్ఞాన్ ప్రసార్‌ను మూసివేయొద్దని... తీవ్రంగా హెచ్చరించింది. విజ్ఞాన్ ప్రసార్‌ను మూసివేయాలని సూచించిన నీతి ఆయోగ్ చర్యను తీవ్రంగా ఖండించింది. వైజ్ఞానిక దృక్పథంతోనే ఈ దేశం ముందుకు పోతుందన్న తొలి ప్రధాని పండిట్ నెహ్రూని–మొన్నటి దాకా తక్కువ చేయడానికి ప్రయత్నించి విఫలమైన కేంద్రం, ఇప్పుడు వైజ్ఞానిక సంస్థల్ని మూసివేయడం ప్రారంభించింది ! 'విజ్ఞాన్ ప్రసార్' సంస్థ ఏం చేస్తుంది? అంటే, దేశంలో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందుకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు ప్రచురిస్తుంది. హిందీ, ఇంగ్లీషు భాషల్లోనే కాకుండా కొన్ని భారతీయ భాషల్లో కూడా పత్రికలు ప్రచురిస్తుంది. రాజ్యాంగంలోని 51(ఎ)హెచ్ ప్రకారం దేశంలో వైజ్ఞానిక స్పృహను కలిగి ఉండటం, దాన్ని ప్రచారం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత–అయినప్పుడు సమాజంలో వైజ్ఞానిక స్పృహను ప్రచారం చేసి, పెంపొందించే సంస్థను, అన్ని స్థాయిల్లో విద్యార్థులందరికీ చేరువైన సంస్థను ఉన్నఫళంగా అకారణంగా మూసివేయడం హేయమైన చర్య! ప్రభుత్వ పెద్దల ఛాందసానికి, ప్రభుత్వాధికారుల బాధ్యతా రాహిత్యానికి ఈ చర్య అద్దం పడుతుంది.'విజ్ఞాన్ ప్రసార్' ఒక స్వతంత్ర సంస్థగా 1989లో ప్రారంభమైంది. అప్పటి నుండి ఈ సంస్థ వైజ్ఞానిక దృక్పథం ప్రచారం చేయడంలో ఎంతో కృషి చేస్తూ ఉంది. నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు ఎంత ముఖ్యమో, వాటి వివరాలు సామాన్య జనానికి అందించడం కూడా అంతే ముఖ్యం! దేశవ్యాప్తంగా ప్రజా సైన్సు కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉన్న విజ్ఞాన్ ప్రసార్‌ను మూసివేయడమంటే – దేశ ప్రజలను అవివేకులుగా, అజ్ఞానులుగా తయారు చేయాలని భావించడమే – రైతు నల్ల చట్టాలు తిప్పికొట్టినట్టు – పౌరసత్వ చట్టాలు తిప్పికొట్టినట్టు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తవా? గతంలో వేల సంఖ్యలో షహీన్‌బాగ్‌లు వెలసినట్టు – ఉద్యమాలు ఊపందుకోవా? వెనక్కి నడుద్దామన్న వారి మెడలు వంచి ముందుకు నడిపించవా? ఈ 21వ శతాబ్దపు భారతీయ యువత అంత తేలికగా రాజీపడిపోరు. ఒప్పుకోరు. అసలు ప్రపంచమే వైజ్ఞానిక సృష్టి అయినప్పుడు – ఎవడో చెప్పే దైవసృష్టిని ఈ దేశ ప్రజలు విశ్వసిస్తారా? సైన్సు ఊపిరిగా బతుకుతున్న నేటి యువతరం ఆ సైన్సునే ఆయుధం చేసుకొని ఎందుకు తిరగబడరూ? ఈ తాత్కాలిక ప్రభుత్వాలు సైన్సు శాశ్వతత్వాన్ని శాసించగలవా? మత పిచ్చి ముదిరితే దాన్ని వదిలించే శక్తి ఈ దేశ ప్రజలకు ఉంది. నియంతలు శాశ్వతంగా నిలిచిపోయిన దాఖలాలు చరిత్రలో ఎక్కడా లేవు. విజ్ఞాన్ ప్రసార్ ఇప్పటి వరకు వేర్వేరు శాస్త్రవేత్తలు, వేర్వేరు వైజ్ఞానిక రచయితలు రాసిన 300 పుస్తకాలు ప్రచురించింది. ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి అవార్డుల్ని ప్రతి సంవత్సరం ప్రకటిస్తోంది. అందులో సైన్సు ప్రచారానికి యునెస్కో కళింగ అవార్డు, నేషనల్ సైన్సు పాపులరైజేషన్ అవార్డు, ఇందిరాగాంధీ ప్రయిజ్ ఫర్ సైన్స్ పాపులరైజేషన్, ఆత్మారాం అవార్డ్ ఫర్ సైన్స్ బుక్ రైటింగ్...వంటి అవార్డులు నెలకొల్పి నిర్వహిస్తోంది.

# ధర్మవీర్ ఛత్రపతి శంభాజీ మహారాజ్



ఛత్రపతి శంభాజీరాజే శివాజీరాజే భోసలే (14 మే 1657 – 11 మార్చి 1689) ఛత్రపతి ఛత్రపతి శివాజీ మహారాజ్ మరియు మహారాణి సాయిబాయి యొక్క పెద్ద కుమారుడు మరియు మరాఠా సామ్రాజ్యం యొక్క రెండవ ఛత్రపతి. శంభాజీ రాజా 1657 మే 14న పురందర్ కోటలో జన్మించారు. యుగపురుషుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు అయ్యాడు. శంభాజీ మహారాజ్ తల్లి, మహారాణి సాయిబాయి, మహారాజ్ చిన్నతనంలోనే మరణించారు. ఆ తర్వాత పూణే సమీపంలోని కపూర్‌హెూల్ గ్రామానికి చెందిన ధారౌ అనే మహిళ అతని పెంపుడు తల్లి అయింది. శంభాజీ మహారాజ్‌ను అతని అమ్మమ్మ రాజమాత జీజాబాయి చూసుకునేది. అనేక చారిత్రక రికార్డుల ప్రకారం, శంభాజీ మహారాజ్ చాలా అందమైనవాడు మరియు ధైర్యవంతుడు. అతను అనేక భాషలలో పండితుడు మరియు చాలా తెలివైన రాజకీయవేత్త కూడా. అతను రాజకీయాల యొక్క సూక్ష్మభేదాలను పూర్తిగా గ్రహించాడు. శివాజీ మహారాజ్ తన ఆగ్రా పర్యటనలో చిన్నవయసులోనే మొఘల్ దర్బారు వ్యవహారాలు, రాజకీయాలు తెలుసుకుంటే భవిష్యత్తులో తనకు ఉపయోగపడుతుందని భావించి తనతో పాటు తీసుకెళ్లాడు. అప్పటికి శంభాజీ రాజే వయసు 9 సంవత్సరాలు. శివాజీ మహారాజ్ నిర్బంధం నుండి తప్పించుకున్న తరువాత, స్వరాజ్యం కోసం హడావిడి శంభాజీ రాజులు భరించకూడదు మరియు కొంత కాలం వారిని సురక్షితమైన ప్రదేశంలో ఉంచడం అవసరం. కాబట్టి శివాజీ మహారాజ్ అతన్ని మధురలో మోరోపంత్ పేష్వా బావమరిది ఇంట్లో ఉంచాడు. మొఘల్ సైనికులు శంభాజీ రాజాను వెంబడించకుండా ఆపడానికి, శివాజీ మహారాజ్ శంభాజీ రాజా మరణ పుకారును వ్యాప్తి చేశాడు. మహారాష్ట్ర చేరుకున్న కొంతకాలానికి శంభాజీ మహారాజ్ క్షేమంగా స్వరాజ్యానికి చేరుకున్నారు.ఔరంగజేబు 1682లో మరాఠాలపై దాడి చేసింది. ఔరంగజేబు సైన్యం మరాఠాల కంటే ఐదు రెట్లు ఎక్కువ మరియు ఔరంగజేబు సామ్రాజ్యం శంభాజీ మహారాజ్ స్వరాజ్యం కంటే కనీసం 15 రెట్లు పెద్దది. ఆ సమయంలో ఔరంగజేబు సైన్యం ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన సైన్యాలలో ఒకటి. అయినప్పటికీ, శంభాజీ మహారాజ్ నాయకత్వంలో, మరాఠాలు ధైర్యంగా పోరాడారు. ఎ.డి. 1674లో శివాజీ మహారాజ్ సింహాసనాన్ని అధిష్టించే సమయానికి, శంభాజీ రాజే రాజకీయాలు మరియు యుద్ధభూమి వ్యూహాలలో బాగా ప్రావీణ్యం సంపాదించాడు. పట్టాభిషేకానికి రాయగడ వచ్చిన ప్రతినిధులకు తన వినయ స్వభావంతో స్వాగతం పలికారు. శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన 12 రోజుల తర్వాత జిజావు మరణించాడు. ఆ తర్వాత శంభాజీరాజ్‌ను పట్టించుకునే వారు లేరు. శివాజీ మహారాజ్ స్వరాజ్య రాజకీయాలలో మరియు యుద్ధరంగంలో పాల్గొన్నారు. ఔరంగజేబు శంభాజీ మహారాజుకు నాలుక కోసే శిక్షను విధించాడు. ఇద్దరు హబ్షీలు ముందుకు పరుగెత్తారు, కానీ శంభాజీ రాజా దవడ చలించలేదు. చివరగా, హబాషి తన ముక్కును నొక్కినప్పుడు శంభాజీ శ్వాస తీసుకోవడానికి నోరు తెరిచాడు, అతని నోటిలోకి ఒక పించర్ విసిరాడు. ఆ పట్టుకు చిక్కిన వారి నాలుకలు కత్తికి తెగిపోయాయి.. ఈ చిత్రహింసను చూసి భీమ–ఇంద్రాయని కూడా కన్నీళ్లు పెట్టుకున్నారు. చివరకు శంభాజీ మహారాజ్ 1689 మార్చి 11న భీమా–ఇంద్రాయణి నది సంగమం వద్ద అలండి సమీపంలోని తులాపూర్ వద్ద చంపబడ్డాడు.



డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మర్గే
నాందేడ్. యూత్ ఎంప్లాయిమెంట్ కౌన్సిల్
8888087513,
7720899089

# చదువుల కోసం బిడ్డలను చంపుకోవాలా?

చదువులు జీవితంలో భాగమే తప్ప జీవన సర్వస్వం కాదు.చదువుల కోసం బిడ్డలను చంపుకోవాలా? సాంప్రదాయ చదువుల్లో చతికిలబడినా నచ్చిన సబ్జెక్టులో దృష్టి నిలిపి సైంటిస్టులైన వాళ్ళు ఎందరో ఉన్నారు. ఉదాహరణకు ఐన్ స్టీన్ , గ్రాహంబెల్, రామానుజం వగైరా. ఏఎన్నార్, సావిత్రి, శ్రీదేవి, పవన్ కళ్యాణ్ లాగా కళాకారులుగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వారూ ఉన్నారు.ప్రపంచంలోనే మొదటి పదిమందిలో స్థానం పొందిన ఇళయరాజా రెహమాన్ బిఏలు చదివి బియ్యంకుండలో ఏలెట్టారా? లేదే.ప్రపంచ ప్రఖ్యాత క్రికెటర్లు కపిల్ సచిన్ లో చదువుకూడా అంతంతమాత్రమే. మేరీకోమ్ పీటీ ఉష ఏంచదివారు? అంతెందుకు ఈరోజు కోట్లు సంపాదిస్తున్న బుల్లితెర సెలబ్రిటీలు చాలామంది టాప్ ర్యాంకర్స్ కాదు. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్ళు కాదు.పదోతరగతి కూడా పాసవ్వనోళ్ళు ప్రధాన పూజారులు ప్రధాన మంత్రులు కూడా అయ్యారు.యజ్ఞంలా చదివి ఎంసెట్ లో రేంక్ తెచ్చుకున్న ఇంజనీర్లకన్నా ఈవెంట్ మేనేజర్ లు ఎక్కువ సంపాదిస్తున్నారు.ఎక్కువ పబ్లిక్ రిలేషన్స్ కలిగి దైనందిన జీవితంలో ఎన్నో ఉపయోగాలు పొందుతున్నారు. జర్నలిస్టులు సమాజాన్ని ప్రభావితం చేస్తున్నారు.యాక్టర్లు పిలిస్తే డాక్టర్లు పరుగులు పెడుతున్నారు.ఎడాపెడా చదివి ఉద్యోగం తెచ్చుకుంటే IAS IPS అనికూడా చూడకుండా ప్రమోషన్లలో పోస్టింగ్స్ లోరిజర్వేషన్ గాళ్ళంటూ కులవివక్ష కుమ్మేస్తది.సాగరమంటి జీవన ప్రయాణంలో స్వల్ప విషయమైన చదువుకోసం ప్రాణాలు తీసుకోవడం అవివేకం. బిడ్డలు డాక్టర్ లూ ఇంజనీర్లూ కావాలని తల్లిదండ్రులు కోరుకోవడం, విద్యను వ్యాపారం చేసిన కార్పొరేట్ కాలేజీలు అధ్యాపకులు ర్యాంకులు కోరుకోవడం,విద్యార్థుల మీద భయంకరమైన ఒత్తిడి పెంచి, విద్యార్థుల అభిరుచులను చంపి ,యువతీ యువకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వాడిని చూసి వీడూ, వీడిని చూసి వాడూ,ఒకడినిచూసి ఇంకొకడు తమబిడ్డలు అదే కావాలని కోరుకుంటున్నారు. హైస్కూల్ చదువులనుంచే ఐఎఎస్, ఐపిఎస్ ఎకాడమీల్లో చేర్చి సొంతబిడ్డలనే చావుదాకా తీసుకెళుతున్నారు.ఈ తలకుమాసిన ఆలోచనలు తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ.ఈ దరిద్రపు సంస్కృతి నశించాలి.పిల్లల అభిరుచులను గుర్తించి ఆయా అభిరుచుల్లో ఎదిగేవిధంగా ప్రోత్సహించాలి. చదువొకటేకాదు సభ్యసమాజంలో ఎలా బతకాలో నేర్పించాలి.అది జరిగిన రోజు తెలుగు రాష్ట్రాల బిడ్డలు ఒక సత్య నాదెళ్ల లాగా, ప్రపంచాన్నే శాసిస్తారు.



డాగూర్ తాతపూడి,
ఛైర్మన్, మానస ఫౌండేషన్,
విశాఖపట్నం.

# ఎన్నికైన ప్రభుత్వమే సుప్రీం

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి తన ప్రజలకు సేవలందించే అవకాశం, అధికారం రెండూ సంపూర్ణంగా ఉండాలి. అధికారాలు వేరొకరి చేతుల్లో ఉంటూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం నిస్సహాయంగా ఉండాల్సివస్తే, ఆ నామమాత్రపు పాలన వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనమేమీ ఉండదు. ఢిల్లీ ప్రభుత్వం పాలనాధికారాల పరిధికి సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు కేంద్రానికి ఎదురుదెబ్బ. శాంతిభద్రతలు, పోలీసు, భూమి తప్ప మిగిలిన పరిపాలనా వ్యవహారాలన్నింటిపైనా శాసన, కార్యనిర్వాహక అధికారాలు ప్రజలు ఎన్నుకున్న ఢిల్లీ ప్రభుత్వానికే ఉన్నాయని కోర్టు స్పష్టంచేసింది.కేంద్రప్రభుత్వానికీ, ఢిల్లీ ప్రభుత్వానికీ మధ్య అధికారులపై అజమాయిషీ ఎవరిదన్న విషయంలో ఎనిమిదేళ్ళుగా సాగుతున్న వివాదం ఇది. ఎవరిపరిధి ఏమిటో, అది ఎంతమేరకో, ఎందుకో వివరణాత్మకంగా ఇచ్చిన ఈ తీర్పుతో ఉభయుల మధ్యా ఉన్న వివాదం ఇక్కడితో సమసిపోవాలి. కానీ, సమస్య రాజ్యాంగంలో కాక, రాజకీయంలో ఉన్నది కనుక, సర్వీసెస్ సెక్రటరీ బదిలీకి సంబంధించి తాను జారీచేసిన ఆదేశాలను కేంద్రం కాదు పొమ్మన్నందంటూ మర్నాడే కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. కేంద్రం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందంటున్న ఆప్ ప్రభుత్వం ఫిర్యాదును సుప్రీంకోర్టు వచ్చేవారం వినబోతున్నది. ప్రజాస్వామ్యదేశంలో, ఫెడరల్ వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అధికారులపై నియంత్రణలేనప్పుడు, అది తాను అనుకున్న కార్యక్రమాలను అమలుచేయలేదు. ఈ ప్రభుత్వానికి సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం తమకు లేదనీ, అసలు బాస్ వేరొకరున్నారని అధికారులు అనుకున్నప్పుడు ఆ ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒకటే. తమను ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు కట్టేసినచేతులతో చేతగానివారిలాగా మిగిలిపోవడం సరికాదు. ఈ కారణంగానే, అంతిమ అధికారం ఎన్నికైన ప్రభుత్వానిదేనని, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మంత్రిమండలి సలహామేరకు నడుచుకోవాల్సిందేనని కోర్టు స్పష్టంచేస్తున్నది. యావత్ దేశానికి రాజధాని అయిన ఢిల్లీలో అధికారుల బదిలీలు, పోస్టింగులపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు సర్వాధికారాలు లేకపోతే దేశం యావత్తూ దెబ్బతింటుదన్న తరహాలో కేంద్రం వాదించినప్పుడు, పేరుకు రాష్ట్రం కానంతమాత్రాన ఢిల్లీ మీ ఏలుబడిలో ఉన్న ఓ భూభాగం అనుకుంటున్నారా? అని కోర్టు కేంద్రాన్ని బాగానే నిలదీసింది. నిర్ణయాలు చేసే మంత్రులకు, అమలు చేసే అధికారులు జవాబుదారీగా ఉండకపోతే, వారి ఆదేశాలు పాటించకపోతే పేరుకో ప్రభుత్వం ఉండటం తప్ప, ఇక ప్రజలకు దక్కే ప్రయోజనం ఏమిటన్న న్యాయమూర్తుల ప్రశ్న సముచితమైనది. 1993లో ఢిల్లీలో శాసనసభ ఏర్పడినప్పటినుంచి, కేంద్రం,



ఢిల్లీ మధ్య కొన్ని నిర్ణయాలకు సంబంధించి విభేదాలు వచ్చినా, ఈ స్థాయి రాజకీయ యుద్ధాలు లేవు. 2014లో నరేంద్రమోదీ ప్రభుత్వం కేంద్రంలోనూ, మరుసటి సంవత్సరం కేజ్రీవాల్ పార్టీ సంపూర్ణమెజారిటీతో ఢిల్లీలోనూ అధికారంలోకి రావడంతో ప్రత్యక్షయుద్ధం మొదలైంది. మోదీ హవా ఆ స్థాయిలో ఉండగా, కేజ్రీవాల్ ఆదిలోనే దానికి చిల్లుపెట్టడం బీజేపీని అవమానపరిచింది. ఢిల్లీలోని అన్ని అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులపైనా తనదే పెత్తనం అంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసి కక్షతీర్చుకుంది. దీన్ని సవాలు చేస్తూ ఆప్ ప్రభుత్వం హైకోర్టుకు, ఆ తరువాత సుప్రీంకోర్టుకు పోవడం, 2019లో ద్విసభ్యధర్మాసనం భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చడం తెలిసినవే. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులపై ఢిల్లీ ప్రభుత్వానికి ఎలాంటి అధికారాలు లేవని అశోక్‌భూషణ్ అంటే, జస్టిస్ సిక్రీ వ్యతిరేకించారు. ఇప్పుడు అశోక్‌భూషణ్ తీర్పును రద్దుపరుస్తూ, సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం అధికారపరిధులను విస్పష్టంగా నిర్ధారించింది. ఢిల్లీని స్వాధీనం చేసుకోవాలని బీజేపీ తపిస్తున్నా రాజధానివాసులు కేజ్రీవాల్ పక్షానే నిలుస్తూ వచ్చారు. చివరకు మునిసిపల్ ఎన్నికల్లో సైతం బీజేపీ అనుకున్నది సాధించలేకపోయింది. ప్రజాక్షేత్రంలో ఏమీ సాధించలేనిస్థితిలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని అది కేజ్రీవాల్ ప్రభుత్వ నిర్ణయాలకు మోకాలడ్డుతోంది. లెఫ్టినెంట్ గవర్నర్ చేష్టలకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దీక్షలు చేయడం, కోర్టుకు ఎక్కడం వినా ఇరుపక్షాలూ సయోధ్యతో వ్యవహరించింది లేదు. మంత్రిమండలి సలహామేరకు ఎల్జీ నడుచుకోవాలని సుప్రీంకోర్టు గతంలోనూ చెప్పింది. ఇప్పుడు పని విభజనకు సంబంధించిన హద్దులు గీసినా, కేజ్రీవాల్‌కు శిరోభారం తప్పుతుందని అనుకోనక్కరలేదు.

## కర్ణాటక లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని చేకూర్చిన కర్ణాటక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు: బూదాల.జోసెఫ్

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం: కాంగ్రెస్ పార్టీ మేనిఫె స్టోలో ప్రకటించిన అంశాలపై కర్ణాటక ప్రజలు సంపూర్ణ విశ్వాసం. చూపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు.. ఎ.ఐ.యు. డబ్ల్యూ.ఇ.సి.విజయవాడ సిటీ అధ్యక్షులు బూదాల.జోసెఫ్ మాట్లాడుతూ.కర్ణాటక ఎన్నికల ఫలితాలపై శనివారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు, కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉంచారన్నారు. ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగట్టడానికి తోడ్పడిందన్నారు. జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలు ఆయనతో నడిచారన్నారు. కర్ణాటక ప్రజలు భారతీయ జనతా పార్టీని పూర్తిగా తిరస్కరించారన్నారు. భావోద్వేగ పూరితమైన రాజకీయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు అనుకూలంగా ఉండరని కర్ణాటక ఎన్నికలు నిరూపించాయన్నారు. డబ్బు ప్రభావం కర్ణాటక ఎన్నికలలో పనిచేయలేదన్నారు. కర్ణాటక ఎన్నికలు రానున్న మిగతా రాష్ట్రాలు ఎన్నికలపై కచ్చితంగా ప్రభావం చూపుతాయని. ఎ.ఐ.యు.డబ్ల్యూ.ఇ.సి.విజయవాడ సిటీ అధ్యక్షులు బూదాల.జోసెఫ్ అన్నారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉంచిన కర్ణాటక ప్రజలకు, పార్టీ గెలుపును తన భుజస్కందాలపై వేసుకున్న కర్ణాటక కాంగ్రెన్ కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండరు నోటీసు నం. DRM/Works/SC/72-75/2023/OT తేది: 09-05-2023 PUB/0494

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 07-06-2023న 14.00 గం.వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

**క్ర.సం.1, ఇ-టెండరు నం.** 72_CR_SC_23_OT. **పనిపేరు:** WD-SC-KZJ సెక్షన్ : DEN/Central/SC సెక్షన్ పరిధిలో i) 5.093 కి.మీ.ల మొత్తం పొడవున బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 30 సెం.మీ.కు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకప్‌మెంట్‌తోపాటు CTR (P), ii) 5.773 కి.మీ.ల మొత్తం పొడవునా TRR (P), iii) 2.79 కి.మీ.ల మొత్తం పొడవునా బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 35 సెం.మీ.కు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకప్ మెంట్‌తోపాటు TSR (P). **సుమారు టెండరు విలువ:** రూ. 1,86,69,236/-, **బయానా:** రూ. 2,43,400/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 09, **నెలల్లో నిర్వహణ కాలం:** 45 (రోజులు).

**క్ర.సం.2, ఇ-టెండరు నం.** 73_W_SC_23_OT. **పనిపేరు:** DEN/West/SC సెక్షన్ పరిధిలో i) SC-WD సెక్షన్ : 0.555 కి.మీ.ల మొత్తం పొడవునా బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 35 సెం.మీ.కు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకప్‌మెంట్ తోపాటు TSR (P), ii) VKB-PRLI (SL): 40.815 కి.మీ.ల మొత్తం పొడవునా TRR (P), iii) 1.33 కి.మీ.ల మొత్తం పొడవునా బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 35 సెం.మీ.కు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకప్‌మెంట్‌తోపాటు TSR (P). **సుమారు టెండరు విలువ:** రూ. 1,92,18,279/-, **బయానా:** రూ. 2,46,100/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 09, **నెలల్లో నిర్వహణ కాలం:** 45 (రోజులు).

**క్ర.సం.3, ఇ-టెండరు నం.** 74_N_SC_23_OT. **పనిపేరు:** Sr. DEN/North/SC అధికార పరిధిలో ట్రిప్లింగ్ పనుల నిధులతో క్వార్టర్లు-114 నం.లు నిర్మించుట. **సుమారు టెండరు విలువ:** రూ. 38,72,23,840/-, **బయానా:** రూ. 20,86,200/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 24, **నెలల్లో నిర్వహణ కాలం:** 36.

**క్ర.సం.4, ఇ-టెండరు నం.** 75_N_SC_23_OT. **పనిపేరు:** BPQ-KZJ సెక్షన్ : Sr. DEN/North/SC సెక్షన్ పరిధిలో SW-1) 14.407 కి.మీ.ల పొడవునా త్రూ రైల్ రెన్యూవల్ . SW-2) 6.646 కి.మీ.ల పొడవునా త్రూ స్లీపర్ రెన్యూవల్. SW-3) 8.245 కి.మీ.ల మొత్తం పొడవునా లూప్ లైన్ల కొరకు CTR(S). SW-4) 11.275 కి.మీ.ల పొడవునా లూప్ లైన్ల త్రూ లైన్ రెన్యూవల్ (S). SW-5) 4.857 కి.మీ.ల పొడవునా BCMతో TBR. SW-6) 8.093 కి.మీ.ల పొడవునా లూప్ లైన్ల కొరకు మాన్యువల్ డీప్ స్క్రీనింగ్‌తో TBR. SW-7) 134.62 కి.మీ.ల పొడవునా TFR. SW-8) TWS-8 సెట్లు, కర్వ్‌డ్ & CMSC-31 సెట్లు మరియు డీరైలింగ్ స్విచ్‌లు-8 సెట్లుతో TTR. **సుమారు టెండరు విలువ:** రూ. 7,29,33,486/-, **బయానా:** రూ. 5,14,700/-, **నెలల్లో పూర్తిచేయు కాలం:** 12, **నెలల్లో నిర్వహణ కాలం:** 45 (రోజులు).

**1.** టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.
**2.** కాగోరు టెండరుదార్లు అందరూ బయానాను ఆన్‌లైన్ చెల్లింపులు/BG ద్వారా మాత్రమే చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు.
**3.** ఎటువంటి కారణం తెలియజేయకుండా టెండరును రద్దు చేయు హక్కు రైల్వే వారు కలిగి ఉన్నారు.
**4.** కాగోరు టెండరుదార్లు అందరూ GSTIN గుర్తింపు నంబర్లను పొంది, తమ ఆఫర్లతోపాటు దాఖలు చేయవలసిందిగా సూచించబడుతున్నారు.

**Sr.DEN/కో-ఆర్డినేషన్/సికింద్రాబాద్**

**టెండరు నోటీసు** PUB/0497

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ /RYPS, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 వారు ఇ-టెండరు కోరుచున్నారు.

**టెండరు నోటీసు నం.** 03/WWS/RYPS/2023-24, తేది: 11-05-2023, **టెండరు నం.** GR/M/195/RSP/DIV/03/2023, **వివరణ:** 06 నెలల కాలానికి SCR జోన్‌లోని 04 డిపోల వద్ద పనుల వారీగా అన్ని BOXN వేరియంట్లు మరియు BOXNHL టైప్ వ్యాగన్లలో డోర్లకు ప్రత్యేక మరమ్మతులు/మార్పులు, పరిమాణం 2200 డోర్లు & GY డిపో వద్ద 900 నం.లు సైడ్ స్టాంచన్స్ రీప్లేస్‌మెంట్ . **పరిమాణం:** పనుల వారీగా పరిమాణాలు, **పూర్తిచేయు కాలం:** 06 నెలలు, **టెండరు విలువ:** రూ.4,14,31,124/- (నాలుగు కోట్ల పద్నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల నూట ఇరవై నాలుగు రూపాయలు), **డిపాజిట్ చేయాల్సిన బయానా:** రూ. 3,57,200/- (మూడు లక్షల యాభై ఏడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే), **టెండరు డాక్యుమెంట్ ధర:** ఉచితం, **ఆఫర్ చెల్లుబాటు:** తెరుచు తేదీ నుండి 60 రోజులు, **టెండరు రకం:** IRGCC-2022చే రూపొందించబడిన పనుల టెండర్ , **టెండరింగ్ విధానం:** ఓపెన్ టెండరు-సింగిల్ ప్యాకెట్, **బిడ్ ముగింపు తేది & సమయం:** 05-06-2023న 15.00 గం.లు, **బిడ్ తెరుచు తేది & సమయం:** 05-06-2023న 15.15 గం.లు, **టెండరు డాక్యుమెంటు మరియు సవరణ (ఏదైనా ఉంటే):** వెబ్‌సైట్ http://www.ireps.gov.inను దర్శించండి.

A0696 **డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, WWS/గుంటుపల్లి**

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inను దర్శించండి.


## గజ్జల కృష్ణవేణికి సన్మానం

నెల్లూరు ప్రజాపాలన ప్రతినిధి: ఊటుకూరులో గల శంకర్ నగర్ గిరిజన కాలనీలో ఈరోజు ఎన్ టి ఎఫ్ మండల స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య మాట్లాడుతూ 11వ తారీఖున విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ గారు జిల్లా అధ్యక్షులు అందరికీ గిరిజనులు సమస్యలపై ఎన్ టి ఎఫ్ ఏ విధంగా నిబద్ధతతో పనిచేయాలో సూచించారు ఆ విషయాలను ఈ మండల స్థాయి సమావేశాలలో మండల స్థాయి నాయకులకు తెలియజేయడం జరిగింది అలాగే ఇతర దేశాలలో స్థిరపడి గిరిజన బిడ్డల కోసం తన వంతు ఆర్థిక సహాయం చేస్తున్న గిరిజన ఆడపడుచు గజ్జల కృష్ణవేణి గారికి ఈ సందర్భంగా చిరు సన్మానం చేయడం జరిగింది అలాగే నూతనంగా ఎన్నుకున్న ఎన్ టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్ గారిని చైర్మన్ దాసరి పోలయ్య గారు ఏకశిరి లోక్ సాయి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో ఉన్న గిరిజన ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ఎన్ టి ఎఫ్ ఏ విధంగా కృషి చేయాలో చర్చించడం జరిగినది ఈ సమావేశంలో తోటకూర శ్రీకాంత్ సాగర్ అల్లూరయ్య వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఫేక్ కరెన్సీ ముఠా గుట్టురట్టు..

హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: నకిలీ నోట్ల దందాకు చెక్ పెట్టేందుకు పోలీసులు ఎన్ని రకాల కఠిన చర్యలు చేపట్టినా.. ఏదో కొత్త మార్గాన్ని ఎంచుకొని నిందితులు రెచ్చిపోతున్నారు.. తాజాగా ఇలాంటిదే ఓ భారీ ఫేక్ నోట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నకిలీ కరెన్సీని తయారు చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను శంషాబాద్ పోలీసులు ఇవాళ అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా దగ్గర నుంచి మొత్తం రూ. 11 లక్షల కరెన్సీని స్వాధీనం చేసుకున్నాట్లు శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి వెల్లడించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకి చెందిన తోమంద్ర రంజిత్ సింగ్, కొవ్వూరుకి చెందిన మలస్ల మోహన్ రావుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు..

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన దక్షిణ మధ్య రైల్వే యొక్క నాల్గవ భారత్ గౌరవ్ రైలు

**ప్రయాణీకుల నుండి 100% ప్రోత్సాహంతో భారీ స్పందన**

**ఇప్పటి వరకు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మొత్తం 1,871 ప్రయాణికులు ప్రయాణించారు**



హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే నుండి భారత్ గౌరవ్ రైలు ద్వారా ప్రయాణించే రైలు వినియోగదారుల నుండి 100% ప్రోత్సాహాన్ని కలిగి ఉండటంతో భారీ స్పందనను పొందుతూనే ఉంది. టూరిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌గా యత్రికులనుండి విశేషమైన ఆదరణ పొందిన ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాల నుండి రైలు ప్రయాణీకులకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తూ ప్రారంభించబడింది. ఈ రైలు ఇప్పటివరకు 3 ట్రిప్పులను పూర్తి చేసిన అనంతరం ఈ రోజు అనగా వే 13, 2023 సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 4వ ట్రిప్‌ను ప్రారంభించింది. ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని రైలు ప్రయాణీకులకు దేశంలోని తూర్పు






%డ% ఉత్తర భాగంలోని పురాతన మరియు చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. సికింద్రాబాద్‌తో పాటు, రెండు తెలుగు రాష్ట్రాలలో కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్ల కోట వంటి మొదలైన 8 స్టేషన్లలో రైలు బోర్డింగ్ / డి-బోర్డింగ్ సౌకర్యాన్ని అందిస్తుంది. యాత్రికులు 8 రాత్రులు / 9 పగల్లు రోజుల వ్యవధిలో పూరీ, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య మరియు ప్రయాగ్‌రాజ్ వంటి ముఖ్యమైన ప్రదేశాలకు తీసుకెళ్తారు . ఈ రైలు లో ప్రయాణించే ప్రయాణీకులకు ఒక అపూర్వ అవకాశం ఏమిటంటే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మాత్రమే కాకుండా, మార్గంలోని వివిధ స్టేషన్ల నుండి కూడా ప్రయాణీకులు భారత్ గౌరవ్ రైలు సేవలను పొందేందుకు ముందుకు వచ్చారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి మొత్తం 1,871 మంది రైలు ప్రయాణికులు ప్రయాణించగా , మరో 961 మంది రైలు ప్రయాణికులు రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర స్టేషన్ల నుండి






ప్రయాణికులు ఈ ద్వారా తమ ప్రయాణాన్ని కొనసాగించారు . ఈ రైలులో ప్రయాణీకులకు 2 AC (1), 3 AC (3) మరియు స్లీపర్ (7) మిశ్రమ కూర్పుతో AC మరియు నాన్-ఎసి తో కూడిన సౌకర్యాన్ని అందిస్తుంది. అన్ని సెగ్మెంట్ల లలో విశేషమైన ఆదరణను పొందుతూ సికింద్రాబాద్ స్టేషన్‌తో పాటు వెళ్లే రెండు స్టేషన్‌ల నుండి రైలు ప్రయాణికులు AC మరియు నాన్-ఎసి రైలు సేవలను పొందటం జరిగింది . సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 620 మంది రైలు ప్రయాణికులు ఏసీ రైలు సేవలను పొందగా, మరో 354 మంది రైలు ప్రయాణికులు మార్గంలో ఉన్న వివిధ స్టేషన్ల నుండి తమ ప్రయాణాన్ని కొనసాగించారు . అదేవిధంగా, సికింద్రాబాద్ స్టేషన్ నుండి 1251 మంది రైలు ప్రయాణికులు నాన్-ఎసి రైలు సేవలను పొందగా, మరో 607 మంది ప్రయాణికులు మార్గంలోని వివిధ స్టేషన్ల గుండా వెళ్లే స్టేషన్లల నుండి ఈ సేవలను పొందారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ..దక్షిణ మధ్య రైల్వే నుండి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు యొక్క అన్ని సేవలకు ప్రయాణీకుల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. యాత్రికులు తమ వ్యక్తిగతంగా రూపొందించుకునే వ్యక్తిగత ప్రయాణ ప్లాన్ చేయడంలో ద్వారా కలిగే ఇబ్బందులు పడకుండా ఈ రైలు ద్వారా సాంస్కృతికంగా ప్రముఖ మరియు చారిత్రక ప్రదేశాలను సందర్శించడానికి భారత్ గౌరవ్ రైలు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## పొత్తులుంటే వైసిపికి ఓటమి తప్పదని.. జగన్ భయపడుతున్నాడు: పోతిన మహేష్

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ పొత్తులుంటే ఓటమి తప్పదని సీఎం జగన్ కి వైసీపీ నాయకులకి అర్థమైంది..పవన్ కళ్యాణ్ ఒక్క మాట మాట్లాడితే వైసీపీ మంత్రులు మొత్తం ఉలిక్కిపడి బయటికి వచ్చి ప్రెస్మీట్ లు. పెడుతున్నారు.పవన్ కళ్యాణ్ కనపడితే తాడేపల్లి ప్యాలెస్ ఎందుకో వణికి పోతుంది. వైసీపీకి దండం పెట్టి ఈ పార్టీలో మేము ఉండలేం ఇలాంటి నియంతృత్వ పాలన చూడలేదని ఎమ్మెల్యేలు వెళ్లిపోతున్నారు. దీనిపై వైసీపీ మంత్రులు స్పందించాలి.సజ్జల సలహాలతో రాష్ట్రం సర్వనాశనమైంది. అచ్చుల అవినీతి సీఎం జగన్ని మించి పోయాలా ఉంది. విజయవాడ మీడియాలో సజ్జల గురించి అనేక గుసగుసలు వినపడుతున్నాయి. అధర్మ అవినీతి అరాచక పాలనకు ప్రతిరూపం సీఎం జగన్.రాష్ట్రాన్ని లూటీ చేసి రాజశ్యామల యాగం చేస్తారా?..సీఎం జగన్ ముమ్మాటికి కాపు వ్యతిరేకి పవన్ కళ్యాణ్ పై స్పందిస్తున్న కాపు మంత్రులు కాపు ద్రోహులు.కాపుల అభివృద్ధి సంక్షేమం రిజర్వేషన్లపై సీఎం జగన్ ని ప్రశ్నించే దమ్ముందా మీకు..దేవాలయాల ధ్వంసం రథాలను తగలబెట్టడం విగ్రహమూర్తులు అవమానించడం రాముని తల తెగ నరకడం గోవుల మరణం పై ఏనాడైనా సీఎం జగన్ స్పందించారా?

## 104 ఉద్యోగులను ఆదుకోండి మహాప్రభో!

నల్లజర్ల: ప్రజాపాలన ప్రతినిధి: అందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు గ్రామ గ్రామానికీ పరుగులిడుతున్నా 104 వాహన సేవకులైన ఉద్యోగులను ప్రభుత్వం అన్ని విధాలా తక్షణమే ఆదుకోవాలని 104 ఉద్యోగులు ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. శనివారం సాయంత్రం ప్రకాశరావుపాలెంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ముగిసిన అనంతరం 104 ఉద్యోగులు తమ ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 104 ఉద్యోగులను కాంట్రాక్టు లేదా ఆప్కాస్ లో మిళితం చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నెల జీతం మీదనే ఆధారపడి బ్రతుకుతున్న చిరుద్యోగులమైన తాము తమకు నెలవారీ అందాల్సిన జీతం కూడా సక్రమంగా అందకపోవడంతో అర్ధాకలితోనే తమ కుటుంబాలు కాలం గడుపుతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ దుర్భర పరిస్థితిని అర్థం చేసుకుని ప్రతీ నెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని, ఇప్పటివరకూ పేరుకుపోయివున్న వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని అభ్యర్థించారు. జీ ఓ నంబరు 4459 ప్రకారం పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సక్రమంగా అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా, 104 వాహన సేవలను గతంలో వలే రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నిర్వహించి అర్ధాకలితో అలమటిస్తున్న ఉద్యోగులకు న్యాయం చేయడం ద్వారా గ్రామీణ ప్రజానీకానికి అందుతున్న వైద్య సేవలకు అర్థం పరమార్థం చేకూర్చాలని 104 ఉద్యోగులు నేరుగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.104 పైలట్ బి.నరేష్, డి.ఈ.ఓ జి.సుమలత నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులకు సంఘీబావంగా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## మామూళ్ల మత్తులో జరుగుతున్న విద్యాశాఖ అధికారులు, పుస్తకాల అమ్మకం నిబంధనలకు విరుద్ధం: మల్లెల ప్రసాద్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: చైతన్య, నారాయణ, విద్యా, సంస్థలలో ఇష్టానుసారంగా పాఠ్య పుస్తకాలు 7.500/ నుంచి 20.500 /రూపాయల వరకు కేవలం పాఠ్య పుస్తకాలకు మాత్రమే విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. పాఠశాలలో లేక కళాశాలలో పాఠ్య పుస్తకాలు అమ్మడం విద్యా, యొక్క చట్టం కు విరుద్ధమైనప్పటికీ ఈ విషయం తెలిసిన డి ఈ ఓ ఆర్ ఐ ఓ మామూళ్ళ మత్తులో మునిగి తేలుతూ కేవలం ప్రకటనలకు మాత్రమే అంకితమయ్యారు, ఇప్పటికైనా ఈ జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠ్యపుస్తకాల అమ్ముతున్న చైతన్య,నారాయణ విద్యాసంస్థలపై స్పందించి ఇప్పటికైనా చైతన్య, నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం,

## దుర్గమ్మను దర్శించుకున్న హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి:శ్రీ అమ్మవారి ఆలయమునకు విచ్చేసిన రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతుల వారు విచ్చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.అనంతరం వీరికి ఆలయ వేదపండితులువేదాశీర్వచనం చేయగా, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటంఅందజేసినారు. ఆలయ చైర్మన్ పాటుగా ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు గార్లు ఉన్నారు.

## మల్లాది బాలాత్రిపుర సుందరమ్మకి నివాళులర్పించిన ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, కోగంటి సత్యం

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాతృమూర్తి మల్లాది బాలాత్రిపుర సుందరమ్మ 01/05/2023 తేదీన స్వర్గస్తులయ్యారు వారి చిత్రపటానికి నివాళి అర్పించి ,కుటుంబ సభ్యులను .పరామర్శించి. సూపర్ స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరి రావు , ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ఫ్యాన్స్ అధ్యక్షుడు సుధా స్వామి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు..బొప్పన భువన్ కుమార్. ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్. చిన్నబాబు. న్యాయవాది సంపర శ్రీనివాసరావు. పెట్టేటి రాజశేఖర్. కృష్ణ మహేష్ ఫ్యాన్స్ సీనియర్ అభిమాని ఎన్ ఎస్ ఆర్ .సోషల్ మీడియా కన్వీనర్ మీసాల సత్యనారాయణ.పొట్లూరు రవి పలువురు పెద్దలు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యన్ని తెలిపారు.





## చంద్రన్న పాలనలో నాగవంశీ కులస్తులకు ఉన్నతమైన గౌరవం దక్కింది: బోండా ఉమా

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే. టిడిపి పొలిట్ బ్యూరో. సభ్యులు.బోండా.ఉమామహేశ్వరరావు



మరియు నాగవంశ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు. ఎరుబోతు.రమణారావు. ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాల నాగవంశ సాధికార సమితిల నూతన కమిటీలనుప్రకటించి ,పరిచయం చేయటం జరిగింది.ఈ సందర్భంగా రాబోయే టీడీపీ ప్రభుత్వంలో నాగవంశ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించి నాగవంసీయుల అభివృద్ధికి కృషి చేస్తానని.బోండా ఉమా హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎరుబోతు.రమణారావు. మాట్లాడుతూ నాగవంశీయుల ఐక్యత, అభివృద్దే తన అజెండా అని రాబోవు టీడీపీ హయాంలో ,బీసీ రుణాలు మంజూరు చేయించి మన సామాజికవర్గానికి తనవంతుగా ఎనలేని కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా కృష్ణా జిల్లా నాగవంశ సాధికార సమితి కన్వీనర్ మొకర.సోము నాయుడు,సెంట్రల్ నియోజకవర్గ సాధికార సమితి కన్వీనర్ రాబిల్లి.రాజు లను నియమించటం జరిగింది మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా,విజయవాడ. నాగవంశనాయకులు ,మహిళలు. నూతన కమిటీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## జ"గన్" వస్తే దళితులు శవాలు డోర్ డెలివరి చట్టం చేస్తారు?

**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్**



గోకవరం ప్రజా పాలన మే 13: ఒక్క ఛాన్స్ అని , దళితుల మేనమామని అని, దళితులకు పెద్ద పేట వేసామని, ముద్దులతో, తల మీద చెయ్యి వేసి దీవెనలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో దళితుడిని కొట్టి చంపేసి ఆ శవాన్ని డోర్ డైలివారి చేశారని, మరో సారి జ"గన్" వస్తే దళితులు శవాలు డోర్ డైలివారి చట్టం చేస్తారని ఈ విషయం దళితులు తెలుసుకుని తమవిలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గునిపే భరత్ పిలుపునిచ్చారు. జగన్ తల్లి బైబిల్ పట్టుకుంటేనో, చెల్లి జగనన్న వదిలిన బాణాన్ని అని, మరోపక్క బావగారు అనిల్ కుమార్ దళిత క్రైస్తవులను ఆకట్టుకొన్న సెంటిమెంటుకు దళితులు, దళిత క్రైస్తవులు వై.సి.పి. మాటలు నమ్మి ఓట్లు వేసి అధికారం అప్పచెప్పారని, నమ్మి ఓట్లు వేసినందుకు దళితులను ఊస కోత కోశారని, రాజ్యాంగబద్ధంగా దళితుల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన 28 సంక్షేమ పథకాలను తుంగలో తొక్కి దళితుల అభివృద్ధిని పాతాళ లోకానికి తోసి వేశారని, సీఎం జగన్ దళితులకు మేనమామ కాదని కీచకుడు అన్నారు. చాలా తెలివిగా దళితులను మోసం చేసి అభివృద్ధిని కుంటు పరిచాడని . మరొకసారి దళితులను సెంటిమెంట్ డైలాగులతో ఆకట్టుకుని ఓట్లు రాపట్టుకోవడం కోసం జగన్ రంగం సిద్ధం చేసుకున్నాడని, అతని మాటలు నమ్మి మళ్ళీ ఓట్లు వేస్తే దళితులపై దాడులు, హత్యలు ,అత్యాచారాలు, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తారని . సంక్షేమ పథకాలు మచ్చుకైనా కనిపించవని వైసీపీ వారి మాటలు త్రిప్పికొట్టాలని, లేకపోతే దళితులకు బానిస బ్రతుకులు తప్పవఅన్నారు. 2019 లో ఫ్యాన్ కు ఓట్లు వేసి మన కన్ను మనమే పొడుసుకున్నాము. దళితులకు తెలుగుదేశం పార్టీ విలువ ఇప్పుడు తెలిసిందని, తెలుగుదేశం వల్లే దళితులకు న్యాయం జరిగిందని రాబోయే ఎన్నికల్లో టి.డి.పి.కి ఓట్లు వేసి దళితుల ఉనికిని కాపాడుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ దళితులకు పిలుపునిచ్చారు.

## సంక్షేమ క్యాలెండరు ఆవిష్కరించిన ముదునూరి



నరసాపురం, మే 13 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం 2023 -24 సంవత్సరంలో అమలు చేయనున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన సంక్షేమ క్యాలెండరును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023- 24 సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వం ద్వారా అమలుచేసే వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ నెలలో ఏ పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం కలగనుందో వాటి వివరాలతో కూడిన క్యాలెండరు రూపొందించడం జరిగిందని తెలిపారు. సంవత్సర కాలంలో అమలు పరిచే సంక్షేమ కార్యక్రమాలు సంక్షిప్తంగా ఈ క్యాలెండరు ద్వారా తెలుసుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, పలువురు పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సుందరమ్మ సత్రం భూములపై ఎండోమెంట్ అధికారులు నిర్లక్ష్యం తగదు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు...**



గోకవరం ప్రజా పాలన మే 13 :సుందరమ్మ సత్రం భూములు మరియు పాండవుల మెట్ట భూముల అవకతవకలపై విచారణ జరిపించాలని, ప్రభుత్వాదాయనికి గండి కొట్టిన కోట్లాది రూపాయలను రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కులీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఆందోళన, ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి వీరాంజనేయులు మాట్లాడుతూ రంప ఎర్రంపాలెం గ్రామంలో గత 50 ఏళ్లుగా సుందరం సత్రం భూములు కోట్లాది రూ. లు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ,భూకబ్జాదారులు అక్రమంగా అనుభవిస్తున్నారు. సదరు భూముల్లో జీడి మామిడి, మామిడి, టేకు తదితర చెట్ల నుండి వచ్చే ఆదాయంలో సుమారు 10 కోట్ల రూ.లు.వరుకు. అధికారుల చేతులు మారాయని ఆరోపించారు. అదేవిధంగా పాండవుల కొండ భూములను కొంతమంది భూస్వాములు అక్రమంగా అనుభవిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్టు వ్యవహరిస్తూ, ఆరోపించారు. రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన, ధర్నా కార్యక్రమాలు చేపట్టినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. తక్షణమే జిల్లా యంత్రాంగం సుందరమ్మ సత్రం భూములపై పాండవుల మెట్ట భూముల అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సుందరమ్మ ట్రస్ట్ ను రద్దుచేసి, ఆ భూములను బహిరంగ వేలంపాటలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీకాంత్, గ్రామ నాయకులు గోలి ముసలియ్య, వడ్లపాటి చంద్రమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది తెదేపా ప్రభుత్వమే: ఎంఏ షరీఫ్



నరసాపురం, మే 13 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా తణుకులో నిర్వహించిన రైతు పోరుబాట కార్యక్రమం విజయవంతమైందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. శనివారం స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంఏ షరీఫ్, రామరాజులు మాట్లాడుతూ చంద్రబాబు ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని రానున్న 2024 ఎన్నికలలో తెదేపా ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికలకు పొత్తులతో వెళ్తామని అనడాన్ని స్వాగతిస్తున్నామని ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ చర్యలను భూస్థాపితం చేసేందుకే భవిష్యత్తులో తెలుగుదేశం, బిజెపి, జనసేన కలిసి పనిచేస్తాయనడం రాష్ట్రం మంచికేనని అన్నారు. శుక్రవారం తణుకులో జరిగిన చంద్రబాబు సభకు నియోజవర్గం నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న జులై ఆగస్టు నెలలలో వరద ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆసమయంలో స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్ల పంట పొలాలు నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గోదావరి వరద నీరు కాలువలోకి రాకుండా గేట్లు బిగించాలని ఇప్పటినుంచే పనులు పూర్తి చేయాలని లేనిపక్షంలో దీనిపై ఉద్యమం చేపడతామని వారు అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర వందరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం మండలంలోని పితానిమెరక, వైఎస్ పాలెం గ్రామాల నుండి నరసాపురం పట్టణం వరకు సుమారు 8 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఈ పాదయాత్రలో ప్రజలు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నరసాపురం, మొగల్తూరు మండలాల అధ్యక్షులు పోతాడు ఉమామహేశ్వరరావు గుబ్బల నాగరాజు, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బర్రె ప్రసాదు, బర్రె మురళి, జోగి పండు, సంకు భాస్కర నాయుడు, శ్యామ్ కుమార్ రాజు, మల్లాడి మూర్తి, అందే రామకృష్ణ, సంధి నరసింహారావు, షేక్ హుస్సేన్, కోరాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి రైతులకు శాశ్వత భూహక్కు కల్పిస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వం: నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 13( ప్రజాపాలన ప్రతినిధి.): ఎస్టీ రైతులకు శాశ్వత భూహక్కు కల్పిస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో రొంపిచర్ల మండలం చాకలికుంట తండా, నకరికల్లు మండలం శివాపురం తండా రైతులకు అటవీ భూములు సాగు చేస్తున్న వారికి పట్టాలు మంజూరు చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రొంపిచర్ల మండలం సాకలికుంట తండాకు చెందిన ఐదుగురు రైతులకు 10 ఎకరాలు పట్టాలం మంజూరు చేశామని, వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా నగరికల్లు మండలం శివాపురం తండాకు చెందిన వారిని కూడా జగన్ ప్రభుత్వంలో పట్టాల మంజూరు చేసి వారికి కూడా శాశ్వత భూహక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. 2005 నుండి అటవీ భూములలో సాగు చేస్తున్న ఎస్టీ రైతులకు భూహక్కు కల్పించడం జగన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇంకా 2005 నుండి సాగు చేస్తున్న రైతులు సుమారు 40 మంది ఉన్నారని త్వరలో వారికి కూడా శ్వాసిత భూహక్కు కల్పిస్తూ పట్టాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. జలకల ద్వారా పొలాల్లో బోర్లు వేయించి పంటలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని అన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్టీ రైతులను పూర్తిగా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి ట్రైబల్స్ ఈడి మరియు అటవీ శాఖ అధికారులు కొత్తపల్లి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో పేదలను దోచుకున్నారు: మండల వైఎస్ఆర్సిపి నాయకులు



కారంపూడి...మే13...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలోని విలేకరుల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ టిడిపి పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో పేదలను దోచుకుంది మీరు కాదా అని విమర్శించారు అమరావతి పేరుతో మీ పార్టీ అగ్ర నాయకులు భూములు దోచుకున్నది ప్రజలకు తెలుసని అన్నారు . పేద ప్రజలు సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అనీ జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి దళారి వ్యవస్థను కూకటివేళ్లతో పికలించి ప్రతి పేదవాని లబ్ధిదారుని ఎకౌంట్లో జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు మీకు దమ్ముంటే వృద్ధుల వద్దకు వెళ్లి మీ ప్రభుత్వ అవినీతిపై, మా ప్రభుత్వ అవినీతి ఎంత మేరకు జరిగిందో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం అన్నారు. మీ అవినీతిని తట్టుకోలేక ప్రజలు గత ఎన్నికలలో 23 సీట్లు ఇచ్చిన టిడిపి పార్టీ నాయకులకు బుద్ధి రాకపోవడంతో ప్రజలు చీదరించుకుంటున్నారు రాబోయే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలే నిర్ణయించి అభివృద్ధికి పట్టంకట్టి జగన్మోహన్ రెడ్డి మరొకసారి సీఎం కావడం జరుగుతుందని వారు అన్నారు జగనన్న పాలనలో పార్టీలను చూడకుండా తెలుగుదేశం పార్టీ నాయకుల సైతం సంక్షేమ పథకాలు అందించడం లేదా అని ప్రశ్నించారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని రెచ్చగొట్టే విధానాలు మానుకొని పబ్లిసిటీ కోసం నిరాధారణ ఆరోపణలు చేయకుండా ప్రజలకు మంచి చేయాలని ఆలోచించండి అని వారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్ జడ్పిటిసి షేక్ షఫీ ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం ఎంపీటీసీ బొమ్మన అల్లయ్య %వఞ% ఎంపీటీసీ కొమ్ము చంద్రశేఖర్ మండల్ యూత్ ప్రెసిడెంట్ చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ బత్తుల బైరాగి వర్మ సర్పంచ్ రామవత్ ప్రమీల భాయ్ మండల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు



కాళ్ళ, మే 13 (ప్రజాపాలన ప్రతినిధి) :కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఉండి నియోజకవర్గంలోని కాళ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీసీసీ కోఆర్డినేటర్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడాన్ని స్వాగతిస్తూ కాళ్ల గ్రామంలో తీన్మార్ డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు, అభిమానులకు స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీసీసీ కోఆర్డినేటర్ అంకెం సీతారామ్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని అన్నారు. 2024 లో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోము నాగ కేశవబాబు, బొర్రా పార్థు, బొట్టా శ్రీనివాస్, కొల్లి శ్రీనివాస్, శివ బాబు, బొర్రా సాయి వెంకటరమణ, అంకెం కార్తీక్, పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## "న్యాయం కోసం నేను సైతం" జడ శ్రావణ్ కుమార్ తలపెట్టిన పాదయాత్ర భగ్నం



విజయవాడ: మే 13 (ప్రజాపాలన ప్రతినిధి): ఆర్-5 జోన్‌కు వ్యతిరేకంగా జై భీమ్ పార్టీ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ తలపెట్టిన పాదయాత్రను పోలీసులు భగ్నం చేశారు..'న్యాయం కోసం నేను సైతం' పేరిట శనివారం విజయవాడ నుంచి అమరావతిలో అంబేద్కర్ స్మృతివనం వరకు పాదయాత్ర చేయాలని ఆయన నిర్ణయించారు. ఉదయం విజయవాడ నుంచి బయల్దేరేందుకు సిద్ధమవుతుండగానే శ్రావణ్ బస చేసిన హొటల్ ముందు పోలీసులు భారీగా మోహరించారు. ఆ తర్వాత ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేసి భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిని శ్రావణ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. అమరావతి రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా పాదయాత్ర చేయాలని నిర్ణయించామని.. పోలీసులు అన్యాయంగా తనను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆమరణదీక్షకు దిగుతున్నట్లు ప్రకటించారు. తనను పోలీస్‌స్టేషన్‌లో ఉంచినా.. జైల్లో పెట్టినా.. ఎక్కడికి తీసుకెళ్లినా దీక్ష కొనసాగుతుందని శ్రావణ్ స్పష్టం చేశారు. రైతులకు మద్దతివ్వడమే తాను చేసిన నేరమా? అని ఆయన ప్రశ్నించారు.

## సవాల్ ను స్వీకరించి ప్రమాణం చేశాం: కారంపూడి మండల టిడిపి నాయకులు



కారంపూడి...మే13...ప్రజాపాలన.... ప్రతినిధి... పట్టణంలోని బుధవారం వైసిపి శ్రేణులు టిడిపి నాయకులు పై ఆరోపణలు చేయగా శనివారం టిడిపి నాయకులు పల్నాటి విలవేల్పుల కొలువైన శ్రీ అంకాలమ్మ తల్లి దేవాలయంలో టిడిపి శ్రేణులు ప్రమాణ చేశారు. మొన్న జరిగిన ఒప్పిచర్ల గ్రామంలోని బ్రహ్మారెడ్డి కట్ అవుట్ ను వైసిపి నాయకులు తొలగించారు అంటూ ప్రమాణం చేశారు. అలాగే మిరియాల గ్రామంలో టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఊరేగింపు చేసిన సందర్భంగా ట్రాక్టర్ ను తగలబెట్టిన సంఘటన కూడా వైసిపి వాళ్ళే చేశారంటూ ప్రమాణం చేశారు. అనంతరం టీడీపీ శ్రేణులు మాటాడుతు, మీడియా ముఖాన వైసిపి నాయకులు చెల్లరేగిపోవటం కాదు, మేము అంకాలమ్మ తల్లి దేవాలయంలో ప్రమాణం చేయడానికి వస్తే మీరు ఎందుకు రాలేదంటూ టిడిపి శ్రేణులు వైసీపీ శ్రేణులను ప్రశ్నించారు. మీరు అంత నిజాయితీపరులైతే దేవస్థానానికి వచ్చి ప్రమాణం చేయొచ్చుగా అన్నారు. మీరు తప్పు చేశారు కాబట్టే మీరు ప్రమాణం చేయడానికి ముందుకు రాలేదు అంటూ టిడిపి శ్రేణులు ఆరోపించారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు పైన బురద చల్లటం మానుకొని, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు,రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు, వైసిపి నాయకులు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, గోళ్ళ సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, తోట నరసింహారావు, గోరంట్ల నాగేశ్వరావు, తుపాకులు రత్తయ్య, బొల్లినేని హరికృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరంలో వైద్య పరీక్షలు



నరసాపురం, మే 13 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన శిక్షణ తరగతులలో భాగంగా శనివారం పెద్ద సంఖ్యలో బాలబాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిచే చందమామ కథలు, నీతి కథలు చదివించడం, చెప్పించడం జరిగింది. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. విశాఖపట్నంకు చెందిన కేజీహెచ్ వైద్యురాలు డాక్టర్ మట్ట స్పందన ఈ వైద్య శిబిరంలో పాల్గొని బాల బాలికలు వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, స్వచ్ఛఆరోగ్యం, పరిశుభ్రత, మంచి ఆహారపు అలవాట్లు, .యుక్త వయసు ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. సుమారు 80 మంది బాలబాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మల్టీ విటమిన్, పిల్లల ఎదుగుదల, ఆకలి పెరుగుటకు టానిక్కులను వారికి అందజేశారు. అనంతరం తెలుగు టూ ఇంగ్లీష్ క్లాసు, కెరీర్ గైడెన్స్, జీకే క్లాసులు, పద్యాలు, యోగా క్లాసులు, మెడిటేషన్ గేమ్స్ మొదలైనవి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్క్ శాస్త్రవేత్త రంగినీడి సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాస్, కె. వాసు, సూర్యం బాబు, తోట శ్రీనివాస్, జీవన్ కుమార్, ప్రిన్స్ ప్రవీణ్ భట్టిప్రోలు సత్యనారాయణ, బాల బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సుధీర్ మోహన్ బాల బాలికలకు అల్పాహారం, కూల్ డ్రింకులను అందజేశారని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి తెలిపారు.

## గ్రామస్థాయిలోనే మొక్కజొన్న కొనుగోలు

### ముప్పాళ్ళలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అంబటి



ముప్పాళ్ళ ప్రజాపాలన ప్రతినిధి: గతంలో రైతులు తాము పండించిన పంటలను విక్రయించుకునేందుకు నియోజకవర్గ కేంద్రానికి, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సి వచ్చేదని,.. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మకమైన పరిపాలన సంస్కరణలతో రైతు భరోసా కేంద్రాల ద్వారా స్థానికంగానే పంటలను, తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం ఉందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆర్ బి కే ( రైతు భరోసా కేంద్రం)లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఆర్ బి కే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ లో నమోదైన ప్రతి రైతుకు ఇక్కడ తమ పంటలను విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు . ముందుగా తూకపు యంత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రైతులతో మాట్లాడారు. మొక్కజొన్న లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అంబటితోపాటు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు

## అధికారం లేకున్నా బాసటగా నిలిచిన "పులివర్తి నాని"



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ప్రజాపాలన న్యూస్: చంద్రగిరి మండలం కొత్తశానంబట్ల గ్రామంలో వరుస అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని అధికారం లేకున్నా కొత్తశానంబట్లలో అంతుచిక్కని మంటలు కారణంగా నష్టపోయిన బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాళ్లకు అండగా నిలిచారు. 7 బాధిత కుటుంబాలకు రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మరింత చేయూతనందిస్తానని భరోసా ఇచ్చారు. మిస్టరీ మంటలపై సమగ్ర దర్యాప్తుకు ఎస్పీ, కలెక్టర్ లను కలిసి సమస్యను వివరిస్తామన్నారు. బట్టలు, మంచాలు, బీరువా, గడ్డివాములు, వాషింగ్ మిషన్ ఇలా రూ.10 లక్షల వరకు నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. 20 రోజులుగా ఎవరు పట్టించుకోలేదని ముందుగా స్పందించి మా బాధలు తెలుసుకుని మాకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం చేసిన టీడీపీ ఇన్చార్జ్ "పులివర్తి నాని" గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆడపిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న పొన్నూరు ఆర్టీసీ బస్సు డిపో కండక్టర్లు




బాపట్ల జిల్లా ప్రజా పాలన వే 13: పొన్నూరు ఆర్టీసీ డిపో కండక్టర్లతో అనునిత్యం అవస్థలు పడుతున్న కాలేజీ విద్యార్థులు. వయసొచ్చినా కానీ ఇంగిత జ్ఞానం లేని పొన్నూరు ఆర్టీసీ డిపో కండెక్టర్లు, ఆడపిల్లలతో ఎలా మాట్లాడాలో కూడా తెలియని కండక్టర్లు. బాపట్ల గుంటూరు ప్రయాణించే విద్యార్థులు ప్రతిరోజు వందల సంఖ్యలో ఉంటారు వారందరికి బస్సు పాసులు ఉన్నా కూడా మేము మిమ్మల్ని ఎక్కించుకోమంటూ దుర్భాషలాడుతున్న కొంతమంది ఆర్టీసీ కండక్టర్లు మరి ఆర్టీసీ వారు బస్సు పాసులు ఎందుకు ఇస్తున్నట్టు. మీ దగ్గర పాసులు మేము బస్ ఎక్కించుకోమంటే ఎక్కించుకోము అంటున్నారు అంతే కాక విద్యార్థులను హేళనగా మాట్లాడటం, ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం ఆర్టీసీ కండక్టర్ల నైజంగా మారిపోయింది అందులోనూ పొన్నూరు డిపోలో కండెక్టర్ల తీరు అస్సలు చెప్పనవసరంలేదు. దీనిపై సంబంధిత అధికారులు ఎందుకు శ్రద్ధ చూపడం లేదు డిపో మేనేజర్లకు తెలియదా లేక తెలిసిన కూడా మాకేంసంబంధమనే నిద్రమత్తులో ఉన్నారా ఆర్టీసీ బస్సులో ఎం జరుగుతుంది ప్రజాదనంతో జీవనం సాగిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటూనారు కాని ప్రజలనే పట్టించుకోరా అని ప్రయాణికులు అంటున్నారు. కొంచెం అయినా సరే ప్రయాణికులపై శ్రద్ధ వహించలని పొన్నూరు డిపో మేనేజర్ ని ప్రయాణికులను కోరుతున్నారు.

## పోర్టు పనుల ప్రారంభంతో బందరు దశ, దిశ మారబోతోంది..!

### మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాల శౌరి...!

### ఈనెల 22న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చే బందరు పోర్టు పనులు ప్రారంభం... !



మచిలీపట్నం మే 13 ప్రజాపాలన : పోర్టు పనుల ప్రారంభంతో బందరు దశ, దిశ మారబోతున్నాయని, వేగవంతంగా అభివృద్ధి చెందబోతున్న మహానగరం గా మచిలీపట్నం నిలవబోతోందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, ఎన్నో శతాబ్దాలుగా బందరు నగర ప్రజలు, పరిసర గ్రామ ప్రాంతవాసులు, ఎదురుచూస్తున్న బందరు పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు లభించాయని, అన్నారు. ఫైనాన్షియల్ క్లోజప్స్ లు కూడా పూర్తయ్యాయన్నారు. ఇప్పటికే పోర్ట్ పనుల నిమిత్తం నాలుగు వేల కోట్లు మంజూరు అయ్యాయని, ఇటీవల పోర్టు పనుల నిర్మాణ పనుల నిమిత్తం మరో 500 కోట్లు కేంద్రం విడుదల చేసిందన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లోన్స్ మంజూరయ్యాయన్నారు. రైట్స్ సంస్థ ద్వారా డిపి తయారీ ,ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ పూర్తయ్యాయని అన్నారు. పార్లమెంటు సభ్యుడుగా తాను తనకున్న బాధ్యతలన్నీ తెలుసుకునే పనులు బాధ్యతాయుతంగా పూర్తి చేస్తున్నానన్నారు. పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే 4 లైన్లుగా ఉన్న రహదారిని , ఆరు లైన్ల రహదారిగా నిర్మించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కారీని అడగగా, వారు సానుకూలంగా స్పందించి బందరు పోర్టు నుండి విజయవాడ వరకు ఆరు లైన్ల రోడ్డు ,మంజూరు చేయడానికి అనుమతులు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. రైల్వే లైన్లను సాగరమాలకి కనెక్టివిటీ కోసం, అన్ని రహదారులు మరింత అధునాతనంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఆధునిక లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే మచిలీపట్నం పోర్టు, కంటైనర్స్ కి అతి దగ్గరగా ఉన్నదని, నాగపూర్ దాకా వెళ్తుందని బాలశౌరి అన్నారు. బందరు పోర్టు పూర్తి లాభదాయకంగా నడిచేలా చర్యలు తీసుకున్నామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా పెంపొందుతాయి అని బాలశౌరి అన్నారు. కూల్ బర్త్, జనరల్ కార్గో బర్త్, కంటైనర్ బర్త్ ఇలా ఇతర దేశాల నుండి బందరు పోర్టుకు సరుకులు, వస్తువులు చేరేలా, ఎగుమతి దిగుమతులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు. ఎవరికీ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా విమర్శలకు తావు లేకుండా విలువలతో కూడిన పనులు అత్యంత బాధ్యతయుతంగా పూర్తి చేస్తామన్నారు. ఈనెల 22న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమృత హస్తాలతో చేపడుతున్న పోర్టు పనులను యావన్మంది ప్రజానీకం విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## ద కేరళ స్టోరీ సినిమాను ప్రదర్శన నిలిపివేయాలని ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 13.( ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ద కేరళ, స్టోరీ సినిమా ప్రదర్శన ఇస్తున్న, ఎల్ ఎన్. డీలాక్స్ దియటర్ ముందు నిరసన కార్యక్రమం చేసిన, ఎంఐఎం పార్టీ నాయకులు. శనివారం సినిమా థియేటర్ వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, మస్తాన్ వలి మాట్లాడుతూ,, బిజెపి,, కేవలం రాజ్యాధికారం కోసం, ముస్లిం లపై ఆదివాసీ దళిత, పై ఆధిపత్యం కోసం దాడులు చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తూ, అమాయకులను హత్యలు చేయిస్తూ అవసరం వున్నపుడు తప్పుడు కధనలతో సినిమాలు తీసి హిందూ ముస్లిం క్రైస్తవుల మధ్య ఘర్షణ లు పుటిస్తూ రాజకీయ ఊసరవెల్లి గా మారిందని విమర్శ చేశారు, గతంలో కాశ్మీర్ ఫైల్ సినిమా తీసి కాశ్మీర్ పండితుల పై దాడి చేశారు అని తప్పుడు సినిమా తీస్తే అదే కాశ్మీర్ పండితుల నుండి అబసుపాలు అయింది బిజెపి, అయిన బుద్ధి మారని బిజెపి, తరువాత కేరళ స్టోరీ సినిమా తీసి ఇప్పుడు హిందూ సోహదరుల అగ్రహానికి గురి అవుతుంది అందుకు నిదర్శనం కర్ణాటక లో ఓటమి చెందిన టానికి సిద్ధం గా వుంది, అని అన్నారు, అలాగే మన రాష్ట్రము లో ఇలాంటి మతాల మధ్య చిచ్చుపెట్టే సినిమాలను నిషేధం విధించాలని అనేక సందర్భాలలో నీరసనలా ద్వారా తెలిపిన ప్రయోజనం లేకుండా పోవడం అనేది చూస్తుంటే, కేంద్రం లో వున్న బిజెపి ని చూసి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలా బయపడుతున్నారో అర్థం అవుతుంది అని అన్నారు, మైనారిటీ లకు మేలు చేస్తాము అని అంటే ఇదేనా ముఖ్యమంత్రి అని పత్రిక ప్రకటన ద్వారా అడిగినారు ఇప్పటికైనా ఈ సినిమా ను రాష్ట్రంలో నిషేధం విధించి మైనారిటీ లపై మీకు వున్న ప్రేమ ను నిరూపించుకోవాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దరియా వలి, నాగూర్, కరీం, ఖాసీం పీరా, వెంకటస్వామి , జి. కె. కరీముల్లా, నాగూర్ అజగర్ ,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావంగా ఈ నెల 15 న నరసరావుపేటలో పాదయాత్ర

### డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 13 ( ప్రజాపాలన ప్రతినిధి): యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తవుతున్న సంధర్భంగా ఈ నెల 15 తారీఖున నరసరావుపేట నియోజకవర్గంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలతో సమావేశమై డా.చదలవాడ చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ ప్రభుత్వం ఎన్నికుట్రలు పన్నినా వాటన్నటిని పటాపంచలు చేస్తూ లోకేశ్ ముందుకు సాగుతున్నారని అన్నారు. దిగ్విజయంగా ఇప్పటికే పాదయాత్ర 1200 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. యువగళం 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 15 న లోకేశ్ కి సంఘీభావంగా పార్టీ కార్యాలయం నుండి నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహిస్తుమన్నారు. ఈ పాదయాత్రకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డా.చదలవాడ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు,రాష్ట్ర హెచ్ఆర్డి డైరెక్టర్ వల్లెపు నాగేశ్వరరావు,పెద్దరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమిరామిరెడ్డి,కొల్లి బ్రహ్మయ్య,క్లస్టర్ ఇంఛార్జీలు వసంత ఎలమంద,కావూరి శ్రీనివాసరావు,అబ్బూరి శ్రీనివాసరావు,రావిళ్ళ నాగేశ్వరరావు,కడియం కోటి సుబ్బారావు,పచ్చవ కృష్ణ,అత్తులూరి సుబ్బారావు,నాగూర్, యంపరాల ఖాసీం,గుండాల సురేష్,కాంద్రతి సాంబయ్య,గర్నెపూడి నాయుడు,దమ్మటి మల్లికార్జునరావు,పెంట్యాల శివప్రసాద్,మనుకొండ జాహ్నవి పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్లను పరిశీలించిన ఆర్జెడి



నందిగామ మే 13 ప్రజాపాలన ప్రతినిధి కాకినాడ ప రిధిలో ఉన్నటువంటి ఆర్జెడి పట్టణంలోని మండల వి ద్యాశాఖ వనరుల కార్యాలయాన్ని ఆకస్మికంగా తని ఖీ చేపట్టారు ఈ తనిఖీల్లో భాగంగా జగనన్న విద్యా కానుక కిట్లను తదితర విషయాలపై స్థానిక ఎంఈఓ బాలాజీ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మండల విద్యాధికారి కార్యాలయంలో అన్నిటికీ సంబంధించినటువంటి ఫై ల్స్ ఖచ్చితంగా ఉన్నాయని ఆమె తెలిపారు ఈ కా ర్యక్రమంలో మండల విద్యాధికారి కార్యాలయ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏపీ సీఎస్ కేఎస్ జవహర్ రెడ్డి, ఐఏఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 13: బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో నిర్మించిన తారకేశ్వర స్వామి దేవస్థానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి బాపట్ల జిల్లాకు విచ్చేసిన ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి, ఐఏఎస్.ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం సీఎస్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఐఏఎస్ తో పాటు దేవస్థానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం సేవలు అభినందనీయం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 13 ప్రజాపాలన ప్రతినిధి: పద్మశాలి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయుర్వేద మజ్జిగ పంపిణీ కార్యక్రమంలోముఖ్య అ తిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, సామినేని ఉ దయభాను హాజరైనారు 21వ రోజు సంగేపు రాజశేఖ ర్,యాపిల్ శ్రీను,కుక్కడపు సురేష్ సహకారంతో ద ద్దోజనం,ఐస్ క్రీమ్,అరటి పండ్లు పంపిణీ కార్యక్రమం ఆయన చేతుల మీదుగా పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పద్మ శాలి సంఘం వారు గత 20 రోజులుగా మండిపోతు న్న ఎండలకు ఉపశమనంగా పలు సేవా కార్యక్రమా లు చేయడం అభినందనీయమని అన్నారు. వారు ఆయుర్వేద మజ్జిగ పంపిణీ తో పాటు పలు రకాలైన శీతల పానీయాలను పంపిణీ చేయడం స్ఫూర్తిదాయ కమని కొనియాడారు. ఇదేవిధంగా అందరూ ఐక్యతగా ఉండి పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలని తాము కూడా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలి పారు. ఇటీవల కాలంలో పద్మశాలి సంఘం వారి అభ్య ర్థన మేరకు స్మశాన వాటికకు మౌలిక సదుపాయాలు మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు స్థలం కోరగా తప్పకుండా వారికి నిధులు,స్థలాన్ని ఏర్పాటు చేస్తాన ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మ లప్రభాకర్,రాజేశ్వరి,వెంకటలక్ష్మి,రాజమ్మ,రోహిణి,గోశిక శ్రీను, కర్నాటి మురళియలగందుల రాంకిరణ్, సా యి, సంగేపు తారక్ వినయ్,అతుమ్మ ధనుంజ య్, గోలి సాయి, మోతుకురి సాయి తదితరులు పాల్గొ న్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు



నందిగామ ఏప్రిల్ 13 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏపీ మార్క్ ఫె డ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగో లు కేంద్రాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జ గ న్ మోహన్ రావు శనివారం ప్రారంభించారు ముందు గా వ్యవసాయ అధికారులతో మాట్లాడి అకాల వర్షా లలకు దెబ్బతిన్న పంట నష్టం వివరాలను అడిగి తె లుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలి పా రు. మొక్కజొన్నకు క్వింటాకు రూ. 1962/మద్దతు ధరను ప్రభుత్వ కేటాయించిందని చెప్పారు. రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అదేవిధంగా రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కృష్ణ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెట్ సొసైటీల ద్వారా గ్రామాల్లో నే కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి పం టను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారుఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగు నూరు కొండారెడ్డి, , కర్రీ రవీంద్ర, పట్టా శీను, కో ఆప్షన్ దాసు, పిల్లి జయరాజు, హనుమంతు శ్రీను,కరిముల్లా, వ్యవసాయ అధికారులు ఖాసిం, మస్తాన్ తదితరు లు పాల్గొన్నారు

# మరో భారీ యాక్షన్ సీక్వెన్స్ లో "ఎన్టీఆర్ 30".!




ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా కోసం అందరికీ తెలిసిందే. మరి హాలీవుడ్ లెవెల్ యాక్షన్ సీక్వెన్స్ లతో గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్న ఈ చిత్రాన్ని శరవేగంగా కంప్లీట్ చేస్తున్నారు. ఇక లేటెస్ట్ గా ఈ సినిమాపై మరో అప్డేట్ తెలుస్తుంది. మేకర్స్ ఇప్పుడు ఎన్టీఆర్ సహా ఇతర ముఖ్య పాత్రలతో అయితే ఇంకో భారీ యాక్షన్ సీక్వెన్స్ ని ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది.దాదాపు రెండు వారాల మేర అయితే ఈ షూటింగ్ జరగనున్నట్టుగా తెలుస్తుంది. ఇప్పటికే ఓ మాసివ్ సీక్వెన్స్ ని తెరకెక్కించగా ఇప్పుడు ఇంకో సీక్వెన్స్ ని తెరకెక్కిస్తున్నారట. ఇప్పటికీ ఈ సిన్మాలు యాక్షన్ సీక్వెన్స్ ల కోసం హాలీవుడ్ ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ బెన్నీ కేట్స్ ని స్పెషల్ గా తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# నాలుగు 100 మిలియన్ లతో ప్రభాస్ గ్లోబల్ రికార్డ్



రెబల్ స్టార్ ప్రభాస్ బాహుబలి సినిమా తర్వాత పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. బాహుబలి.. బాహుబలి 2 సినిమాల తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. అందుకు తగ్గట్లుగానే ఆయన సినిమాలు చేస్తున్నాడు. బాహుబలి 2 తర్వాత సాహెూ మరియు రాధే శ్యామ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సాహెూ ఉత్తరాదిన ఆకట్టుకుంది... రాధే శ్యామ్ అక్కడ ఇక్కడ నిరాశ పరిచింది. వరుసగా రెండు సినిమాలు నిరాశ పర్చినా కూడా పాన్ ఇండియా రేంజ్ లో ప్రభాస్ కి ఉన్న స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోగా ప్రభాస్ ఎన్నో అరుదైన రికార్డులను సొంతం చేసుకుంటూనే ఉన్నాడు.తాజాగా ఆదిపురుష్ సినిమా యొక్క ట్రైలర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తక్కువ సమయంలోనే ప్రభాస్ ఆదిపురుష్ సినిమా అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ వ్యూస్ ను క్రాస్ చేసిన విషయం తెల్సిందే. ఆదిపురుష్ ఈ ఫీట్ సాధించడంతో ప్రభాస్ అరుదైన గ్లోబల్ రికార్డును నమోదు చేశాడు. ఇప్పటి వరకు ఏ ఇండియన్ స్టార్ గ్లోబల్ రేంజ్ లో ట్రైలర్స్ తో నాలుగు 100 మిలియన్ల వ్యూస్ ని దక్కించుకోలేకపోయారు. అది కేవలం ప్రభాస్ కి మాత్రమే దక్కింది. 100 మిలియన్ల వ్యూస్ ను సొంతం చేసుకున్న ఆదిపురుష్ సినిమా గ్లోబల్ రేంజ్ లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

బాహుబలి 2 తర్వాత దూరం అయిన విజయాన్ని ప్రభాస్ కి ఆదిపురుష్ మళ్లీ దరి చేర్చే అవకాశాలు ఉన్నాయి అంటూ అభిమానులు చాలా నమ్మకంతో ఉన్నారు. హిందీ తో పాటు తెలుగు లో రూపొందిన ఈ సినిమా వెయ్యి కోట్ల వసూళ్లు టార్గెట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మరి ఆ స్థాయిలో వసూళ్లు సాధించేనా చూడాలి.

# నేను అటువంటి వాళ్ళను మాత్రమే బ్లాక్ చేసాను: హరీష్ శంకర్



టాలీవుడ్ లో ప్రస్తుతం మంచి క్రేజ్ తో పలు సక్సెస్ఫుల్ సినిమాలతో దర్శకుడిగా ఆడియన్స్ యొక్క మెప్పుతో దూసుకెళ్తున్నారు హరీష్ శంకర్. తొలిసారిగా షాక్ సినిమా ద్వారా టాలీవుడ్ కి దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన హరీష్, ఆ తరువాత రవితేజ తో మిరపకాయ్, పవన్ కళ్యాణ్ తో గబ్బర్ సింగ్ వంటి పెద్ద సక్సెస్ఫుల్ సినిమాలు తెరకెక్కించి ఆడియన్స్ లో తనకంటూ ప్రత్యేక మాస్ కమర్షియల్ క్రేజ్ సొంతం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం మరొక్కసారి తన అభిమాన పవర్ స్టార్ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ చేస్తున్నారు హరీష్.అయితే ఇటీవల కొన్నాళ్లుగా కొందరు నెటిజన్స్ ని ఆయన తన ట్విట్టర్ లో బ్లాక్ చేస్తుండడంతో ఒక అభిమాని ఈ విషయమై నేడు హరీష్ శంకర్ కి ట్వీట్ చేసారు. అయితే తాను వారిని బ్లాక్ చేసింది తప్పుగా మాట్లాడి పరుష పదజాలం ఉపయోగించినందుకు మాత్రమే అని, అలానే తనకు ఎప్పుడూ విమర్శలు స్వీకరించడానికి సిద్ధమని అతడికి రిప్లై ఇచ్చారు హరీష్. కాగా ఇటీవల రిలీజ్ అయిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ ఫస్ట్ గ్లింప్స్ కి అందరి నుండి మంచి రెస్పాన్స్ లభించిన విషయం తెల్సిందే. శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారు.

# అక్కినేని ఫ్యామిలీకి మరో మనం పడాల్సిందే..!



అక్కినేని ఫ్యామిలీ హీరోలు బాక్సాఫీన్ హిట్ రేసులో వెనకపడ్డారు. నాగార్జున నుంచి అఖిల్ వరకు హిట్ ఫార్ములా మిస్ అయ్యారని అనిపిస్తుంది. అఖిల్ ఏజెంట్ డిజాస్టర్ కాగా నాగ చైతన్య కస్టడీ అయినా హిట్ కొడుతుంది అనుకుంటే అది కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల ఫ్యాన్స్ నిరాశ చెందారు. ఈ క్రమంలో అక్కినేని ఫ్యామిలీకి అర్జెంట్ గా ఒక హిట్టు సినిమా కథ కావాలని చెప్పుకుంటున్నారు. నాగార్జున నాగ చైతన్య అఖిల్ ముగ్గురు కలిసి ఆ సినిమాలో నటించాలని అంటున్నారు.అక్కినేని ఫ్యామిలీ అంతా కలిసి చేసిన సినిమా మనం. అలాంటి సినిమా మరోటి వస్తే ఈ టైం లో బాగుంటుందని చెప్పుకుంటున్నారు. విక్రం కుమార్ డైరెక్షన్ లో వచ్చిన మనం సినిమా ఏయన్నార్ చివరి సినిమాగా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. ఆ కథ కేవలం అక్కినేని ఫ్యామిలీ కోసమే అనేలా తీర్చిదిద్దారు. అయితే ఈమధ్య అక్కినేని ఫ్యామిలీ హీరోల సినిమాలన్నీ వరుసగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి.అందుకే మనం లాంటి సినిమాతో అక్కినేని హీరోలంతా కలిసి నటిస్తే ఈ ఫ్లాపుల నుంచి తప్పుకునే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఆల్రెడీ ఈ ఇయర్ మొదట్లోనే బంగార్రాజు సినిమాతో హిట్ అందుకున్నారు నాగార్జున నాగ చైతన్య.ప్రేక్షకులు తమ నుంచి ఆశిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమాలే చేయాలి కానీ ప్రయోగాలు చేస్తే మాత్రం రిజల్ట్ ఇలానే ఉంటుంది. అందుకే మరోసారి అక్కినేని మనం చర్చల్లోకి వచ్చింది. మనం లాంటి సినిమా అంటే అలాంటి కథ అని కాదు కానీ ముగ్గురు అక్కినేని హీరోలు కలిసి చేసే ఫ్యామిలీ ఎంటర్టైనర్ వచ్చినా హిట్ ట్రాక్ ఎక్కే ఛాన్స్ ఉంటుందని అంటున్నారు. ఏజెంట్ తర్వాత అఖిల్ కస్టడీ తర్వాత నాగ చైతన్య తమ నెక్స్ట్ సినిమాలను త్వరలో ఎనౌన్స్ చేస్తారని తెలుస్తుంది. నాగార్జున మాత్రం ప్రసన్న కుమార్ ని డైరెక్టర్ గా పరిచయం చేస్తూ ఒక సినిమా చేస్తున్నారు. ఆ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది.


# పవన్ మాస్ గ్లింప్స్ పై చెర్రీ సూపర్ పోస్ట్.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ లీల హీరోయిన్ గా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్" కోసం తెలిసిందే. కేవలం కొన్ని రోజుల షూటింగ్ లోనే పవర్ ఫుల్ గ్లింప్స్ ని మేకర్స్ రెడీ చేసి రిలీజ్ చేయగా దీనికి మాసివ్ రెస్పాన్స్ అయితే వచ్చింది. ఇక ఈ వీడియోకి టాలీవుడ్ ప్రముఖులు నుంచి కూడా అదిరే రెస్పాన్స్ రాగా ఇప్పుడు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అయితే ఇప్పుడు సూపర్ పోస్ట్ పెట్టడం వైరల్ గా మారింది. ఈ మాస్ గ్లింప్స్ నాకు విపరీతంగా నచ్చేసింది అని ఈ మాసివ్ ఎంటర్టైనర్ ని థియేటర్స్ లో చూడడానికి ఆగలేకపోతున్నానని పోస్ట్ చేసాడు. దీనితో ఈ ఉదయం చరణ్ నుంచి ఈ సడెన్ క్రేజీ పోస్ట్ అయితే మెగా ఫ్యాన్స్ కి ఓ రేంజ్ లో హై ని ఇచ్చింది. ఇక చరణ్ అయితే ప్రస్తుతం మావెరిక్ దర్శకుడు శంకర్ తో "గేమ్ చేంజర్" అనే భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో బిజీగా ఉన్నాడు.




# ఇంటికొచ్చి బోరున ఏడ్చేసిన సీతమ్మ!



బాలీవుడ్ బ్యూటీ కృతిసనన్ టాలీవుడ్ కి సుపరిచితమే. -వన్.దోచెయ్ లాంటి సినిమాల్లో నటించిన అమ్మడు అటుపై ఇక్కడంత యాక్టివ్ గా సినిమాలు చేయలేదు. దీంతో బాలీవుడ్ కి వెళ్లిపోయి అక్కడ స్థిరపడింది. లక్కీ గా అక్కడ పరిశ్రమ బాగానే ప్రోత్సహించింది. ఆ ఛాన్స్ లతోనే నేడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన సీతమ్మ పాత్రలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది. ఆదిపురుష్ లో సీతమ్మ పాత్రలో మెప్పించబోతుంది. ఇప్పటికే విడుదలైన ఆ పాత్ర లుక్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. సీతమ్మ పాత్ర వంద శాతం న్యాయం చేస్తుందని డార్లింగ్ అభిమానులు కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఇక బాలీవుడ్ లో మాత్రం వరుసగా సినిమాలు చేస్తూ బిజీ హీరోయిన్ గా వెలిగిపోతుంది. అయినా కెరీర్ ఆరంభంలో ఎదురైన చేదు జ్ఞాపకాలు ఎప్పటికీ చేదుగానే ఉంటాయి. తాజాగా అలాంటి అనుభవాన్ని అమ్మడు అభిమానులతో పంచుకుంది. తొలిసారి ఫోటో షూట్ లో పాల్గొన్నప్పుడు కాళ్లు చేతులు ఒణికిపోయాయి. ఆ రోజు ఇప్పటికీ గుర్తుంది. ఆ క్షణాలు ఎప్పటికీ మర్చిపోలేను.కెమెరా ముందుకెళ్లగానే ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యాను. నాలో అభద్రతా భావమే అలా చేయించింది. దీంతో ఇంటికొచ్చి బోరున ఏడ్చేసాను. షూట్ లో బాగా చేసానా? లేదా? తప్పులు ఏమైనా చేసానా? నావల్ల తెలిసో తెలియక ఏదైనా తప్పు జరిగిందా? అని అనసవరంగా ఆందోళన చెందాను. దీంతో ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. ఇంటికొచ్చి రూమ్ లో ఏడ్చి ఏడ్చి పడుకున్నాను. ఆ తర్వాత నెమ్మదిగా రకమైన అనుభవాలు ఎదురయ్యే సరికి ఎలా అలవాటు చేసుకోవాలో నేర్చుకున్నాను. అప్పుడే అర్థమైంది. విజయాల కంటే అపజయాలు ఎన్నో విషయాలు నేర్పిస్తాయి. తప్పుల నుంచి ఎక్కువ విషయాలు తెలుసుకున్నాను. మళ్లీ అలాంటి తప్పులు పునరావృతం కాకుండా..తప్పు జరిగినా ఎలా సరి దిద్దుకోవాలి? అన్నది తెలిసొచ్చింది. ఒకవేళ అలాంటి తప్పిదాలే దొర్లకపోయి ఉన్నా? ఎదుటవారు చెప్పకపోయినా మళ్లీ మళ్లీ రిపీట్ అయ్యేవి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com